

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక


రంగారెడ్డి

బుధవారం | నవంబర్ 15 2023 | www.navatelangana.com



సీఎం కేసీఆర్ సభ సక్సెస్





ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నంలో మంగళవారం నిర్వహించిన కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైంది. వేలాదిగా తరలివచ్చిన జనంతో సభా ప్రాంగణం కిక్కిరిసింది. కేసీఆర్ సందేశాన్ని వినేందుకు మహిళలు, యువతులు, వృద్ధులు తరలివచ్చారు. అంతకముందు సభకు హెలికాప్టర్‌లో వచ్చిన సీఎంకు మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి స్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం కాన్వాయి నేరుగా సభా వేదికమీదకు వచ్చింది. సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు..

2లో...

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

- వేలాదిగా తరలివచ్చిన జనం
- కిక్కిరిసిన సభా ప్రాంగణం
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముఖచిత్రం మారిపోతది
- ఇబ్రహీంపట్నంలో ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచార సభ
- కేసీఆర్ సందేశాన్ని వినేందుకు తరలివచ్చిన మహిళలు, యువతులు, వృద్ధులు

పోలింగ్ విధులపై పరిపూర్ణమైన అవగాహన ఏర్పరుచుకోవాలి

- ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హెూలీకేరీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల ప్రక్రియలో అతి కీలకమైన పోలింగ్ విధుల పట్ల సంబంధిత అధికారులు, సిబ్బంది అందరూ పరిపూర్ణమైన అవగాహనను ఏర్పర్చుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హెూలీకేరీ సూచించారు. మంగళవారం ఇబ్రహీంపట్నం శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాల నందు 48-ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

మిగతా 2లో...



రైతులకు, కార్మికులకు అండగా ఎర్రజెండా



- ఇల్లు, రేషన్ కార్డు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం
- గులాబీ పాలనలో పేదలకు అన్యాయం
- సంపదనంతా కార్పొరేట్లకు దోచిపెట్టిన ప్రభుత్వం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్‌వెస్లీ
- ప్రచారంలో దూసుకుపోతున్న సీపీఐ(ఎం) శ్రేణులు
- కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం

వార్త మెయిన్ పేజీలో...

రాజకీయం రసవత్తరం

- ఇబ్రహీంపట్నంలో పోటాపోటీ
- 2009, 2018లో రంగారెడ్డిని.. 2014లో మల్‌రెడ్డి రాంరెడ్డిని ఓడించిన కిషన్‌రెడ్డి
- 2023లోనూ మల్‌రెడ్డి, మంచిరెడ్డి ఫైట్
- నాలుగు పర్యాయాలు వీరిద్దరి మధ్యనే..
- ఇద్దరికీ గట్టి పోటీ ఇస్తున్న సీపీఐ(ఎం)

8లో...



ప్రజా పోరాటాలకు ఆకర్షితులై సీపీఐ(ఎం)లో చేరడం హర్షనీయం

- ఎర్రజెండా ఉద్యమాలకు మద్దతునివ్వడం అభినందనీయం
- పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బి భూపాల్
- చౌదరర్‌పల్లి, చిన్నతుండ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ నుంచి సీపీఐ(ఎం)లో చేరిక
- సీఎం కేసీఆర్ పాలనపై ప్రజల అసంతృప్తి



నవతెలంగాణ-యాచారం

ప్రజా పోరాటాలకు ఆకర్షితులై సీపీఐ(ఎం)లో చేరడం హర్షనీయమని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బి.భూపాల్ అన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని చౌదరర్‌పల్లి, చిన్న తుండ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ నుంచి భారీగా సీపీఐ(ఎం)లో పలువురు చేరారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ఎర్రజెండా కండువాలు కప్పి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రజెండా ఉద్యమాలకు మద్దతునివ్వడం అభినందనీయమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ పాలనపై ప్రజల అసంతృప్తితో ఉన్నారని విమర్శించారు. తూతూ మంత్రంగా పథకాల అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో వివరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓడిపోవడం ఖాయమన్నారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించడంతో ప్రజలు గద్దె దించారని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిత్యావసరాల ధరలను పెంచి పేద ప్రజలను నడ్డి విరిచారని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కార్పొరేట్ శక్తులకు కొమ్ము

మిగతా 2లో...

మహేశ్వరంలో బీఆర్ఎస్‌కు తిరుగులేదు

- సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం
- మరోసారి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించండి
- మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి



3లో...

c m y k

పోలింగ్ విధులపై పరిపూర్ణమైన అవగాహన ఏర్పరుచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ చిన్న తప్పిదానికి సైతం ఆస్కారం కల్పించకూడదని, నిబంధనలు తు.చ తప్పకుండా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని హితవు పలికారు. ముఖ్యంగా మాక్ పోల్ జరిపిన తరువాత తప్పనిసరిగా డాటాను డిలీట్ చేయాలని, ఈ విషయాన్ని ప్రతి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారి గుర్తుంచుకోవాలని అన్నారు. పోలింగ్ ప్రారంభానికి ముందు కంట్రోల్ యూనిట్ డేటా జీరో ఉందా లేదా అన్నది తప్పక పరిశీలించుకోవాలని తెలిపారు. అదేవిధంగా పోలింగ్ ముగిసిన మీదట ఎన్ని ఓట్లు పోల్ అయ్యాయి అనే వివరాలను జాగ్రత్తగా సరిపోల్చుకోవాలని సూచించారు. 17-ఏ, 17-సి వివరాలతో కంట్రోల్ యూనిట్ వివరాలు సరిగ్గా సరిపోవాలని తెలిపారు. కాగా, పోలింగ్ సందర్భంగా ఓటింగ్ యంత్రాలలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని అన్నారు. మాక్ పోల్ సమయంలో సాంకేతిక ఇబ్బంది ఏర్పడినప్పుడు సంబంధిత యంత్రాన్ని మాత్రమే మార్చాలని, పోలింగ్ సమయంలో మాత్రం కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్లలో ఏ ఒక్క దానిలోనూ సమస్య తలెత్తినా సీయూ, బీయూ లను మార్చాలని సూచించారు. పోలింగ్ సజావుగా నిర్వహిస్తే, కౌంటింగ్ సాఫీగా జరిగి ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తవుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోలింగ్ విధులను ఎంతో జాగరుకతతో నిర్వహిం చాలని, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ పర్యవేక్షణ జరపాలని సూచిం చారు. మాస్టర్ ట్రైనర్లు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు ఆకర్షితులై సీపీఐ(ఎం)లో చేరడం హర్షనీయం

(మొదటి పేజీ తరువాయి)



కాసే ప్రభుత్వాలకు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. చిన్నతుండ్లలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ ఆధ్వ ర్యంలో పలువురు పార్టీలో చేరా రు. ఈ కార్య క్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, మండల కమిటీ సభ్యులు పి.అంజయ్య, అమీర్‌పేట మల్లేశ్, గ్రామ కమిటీ సభ్యులు సత్యనారాయణ ఉన్నారు.

సీపీఐ(ఎం) పార్టీలో చేరినవారు :

బీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ నుంచి చేరిన సీపీఐ(ఎం)లో చేరిన వారిలో అమీర్‌పేట జంగయ్య, బోద్రమోని మల్లయ్య, గడల సంజీవ, గడల జంగయ్య, గడల గణేష్, గోదాసు రాములు, గోదాసు యాదగిరి, బొద్రమోని లక్ష్మయ్య, గోడల నాగయ్య, బొద్రమోని రాములు, బి.రాజేష్, జి.కుమార్, జీ.జంగయ్య, ఆశంగారి అనిల్, గాదరి యాదయ్య, రావుల పర్వతాలు, పోలోజు కృష్ణమాచారి, యాదగిరి చారి, సంఘం వెంకటేష్, బొద్రమోని శేఖర్ ఉన్నారు.

ప్రకాష్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, జడ్పీటీసీ తన్వి రాజు
- జూకల్, అల్లికోల్ తండాలో జోరుగా ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ - శంషాబాద్



రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి నిరంతరం కృషి చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టీ. ప్రకాష్ గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని శంషాబాద్ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, జడ్పీటీసీ నీరటి తన్వి రాజు ముదిరాజ్ అన్నారు. మంగళవారం అల్లికోల్‌తండ, జూకల్ గ్రామాలలో ఆ పార్టీ మండల అధ్యక్షులు కె. చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటి బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ రాజేంద్రనగర్ ముద్దుబిడ్డ, బడుగు, బలహీన వర్గాల నాయకులు ప్రకాష్‌గౌడ్ గెలిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుం దన్నారు. సాగునీటి, తాగునీటి ప్రాజెక్టులతో, సంక్షేమ పథకాల తో పాటు అన్ని రంగాలను అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్య మన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్నికలప్పుడు తప్ప మరెప్పుడు ప్రజలను పట్టిం చుకోవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాటలను ప్రజలు నమ్మి మోసపో వద్దని అన్నారు. చంద్రారెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడే ప్రజల మనిషి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ నీలం మోహన్, జూకల్ సర్పంచ్ కోడూరు నర్సమ్మ, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, అల్లికోల్ తండా సర్పంచ్ రేణుక రాజు, ఉపసర్పంచ్ రాజు, మాజీ సర్పంచ్ పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చిన్న గోల్కొండ పీఏసీఎస్ చైర్మన్ బొమ్మ దవణాకర్‌గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంచర్ల మోహన్‌రావు, పెద్ద షాపూర్ మాజీ స ర్పంచ్ డి.సత్యనారాయణగౌడ్, యూ త్ మండల అధ్యక్షులు ఎన్. రాజశేఖర్ గౌడ్, మైలారం భిక్షపతి, సందనవెల్లి శ్రీనివాస్, హీరేకార్ శివాజీ, తది తరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ సభ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్రహీంపట్నం సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై సీఎం నిప్పులు చెరిగారు. ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటేయ్యాలని ప్రశ్నించారు. తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటేయ్యాలని కేసీఆర్ సూటిగా పశ్నించారు. బావుల కాడ మీటర్లు పెట్టాలని మోడీ బెదిరించాడన్నారు. చచ్చినా పెట్టనబోనని చెప్పానన్నారు. "మీటర్లు పెట్టాలి.. బిల్లులు వసూళ్లు చేయాలన్నాడు. పెట్టను అని చెప్పాను. సంవత్సరానికి రూ.5 వేల కోట్లు బడ్జెట్ కట్ చేస్తానని అంటే కట్ చేసుకో అని మోడీకి చెప్పానన్నారు. రేపు బీజేపోడు వచ్చి ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగతడని ప్రశ్నించారు. బీజేపీకి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీ మంజూరు చేసిన కేంద్రం తెలంగాణకు ఒక కాలేజీ యన్న ఇవ్వొద్దా అని నిలదీశారు. ప్రతి జిల్లాకో నవోదయ పాఠశాల పెట్టాలని చట్టం ఉందన్నారు. ఆ చట్టాన్ని కూడా మోడీ ఉల్లంఘించాడన్నారు. నవోదయ పాఠశాలల కోసం 100 ఉత్తరాలు రాశానని సీఎం తెలిపారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముఖచిత్రం మారిపోతది

మంచిరెడ్డి కిషన్ రెడ్డి సుమారు రూ.700 కోట్లతో రోడ్లన్నీ అభివృద్ధి చేశారన్నారు. కొన్నింటిని డబుల్ చేశారమన్నారు. మంచి ఎమ్మెల్యే ఉన్న వద్ద మరింత అభివృద్ధి జరగాలని కోరుకోవడంలో తప్పు లేదన్నారు. అద్భుతమైన రీజినల్ రింగ్ రోడ్డు వస్తుందని చెప్పారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముఖచిత్రం మారిపోతదన్నారు. కొంగరలో కలెక్టరేట్, కోహెడలో పండ్ల మార్కెట్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. లక్ష మందికి ఉద్యోగాలు కల్పించే ఫాక్స్ కాన్ పరిశ్రమ కూడా ఇక్కడే వస్తుందన్నారు. వెలిమినేడులో 600 ఎకరాల్లో పొల్యూషన్ లేని ఇండస్ట్రీ పెట్టాలని ఎమ్మెల్యే కోరారన్నారు.

విద్యారంగంలో గణనీయమైన అభివృద్ధి

రాష్ట్ర వ్యాప్తంగా రెసిడెన్షియల్ స్కూళు పెట్టుకున్నారు. వాటినే కాలేజీలుగా మార్చుకున్నామని చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా 1,019 కాలేజీలు లేవన్నారు. తలసరి ఆదాయం, విద్యుత్ వినియోగంలో రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉందన్నారు.

ధరణిని తీసివేస్తే రైతుబంధు డబ్బులు ఎలా వస్తయ్..?

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తరటా అలా చేస్తే ఖాతాల్లో డబ్బులు ఎలా పడాలని ప్రశ్నించారు. ఇది సీరియస్ విషయమన్నారు. ఇది ఆషామాషీగాళ్ల చెప్పడం లేదని, కాంగ్రెస్ వస్తే తీసివేస్తమని రాహుల్ గాంధీ, పీసీసీ అధ్యక్షులు రేవంత్, సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క చెబుతున్నడన్నారు.



మళ్లీ ఆఫీసుల చుట్టూ తిరుగుడే..

పదెకరాల భూమి ఉందనుకో.. ఎమ్మార్వో ఆఫీసు, అగ్రికల్చర్ ఆఫీసుల, వీఆర్ఓ, ఎమ్మార్వో చుట్టూ తిరగాలని, ఇవాళ ఎక్కడికి వెళ్లే అవసరం లేదన్నారు. దరఖాస్తు లేకుండా.. రూపాయి లంచం ఇవ్వకుండా ఎంత వేసినమో అంత డబ్బు నీ కడుపుల చల్ల కదలకుండా నీ చేతికి వస్తుందన్నారు.

పది హెచ్‌పీల మోటర్ ఎవడు కొనిస్తడు..

మూడు గంటల కరెంటుతో పది హెచ్‌పీ మోటర్‌తో పారుతదట.. పది హెచ్‌పీల మోటర్ ఎవరు కొనివ్వాలని, రైతుల దగ్గర పది హెచ్‌పీల మోటర్ ఉంటదా అని ప్రశ్నించారు. రైతులకు ఉండేది మూడు హెచ్‌పీ, ఐదుహెచ్‌పీల మోటర్. మరి మోటర్ ఎవరు కొనివ్వాలని,. వీని తాంద్రా, వాడి తాత కొనిస్తడా? అని ప్రశ్నించారు. కరెంటు మూడుగంటలే ఇస్తం అంటున్న వారిని బంగాళా ఖాతంలో పడేయాలన్నారు. ధరణీ కావాలంటే ఇక్కడ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలవాలన్నారు.

డజన్ల కొద్ది చేనేత కార్మికుల ఆత్మహత్యలు

రాష్ట్రం రాకముందు డజన్ల కొద్ది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకునేవారన్నారు. మునుగోడు రిజర్వాయర్ ద్వారా పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలకు సాగునీరు అందజేస్తాం. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజవకర్గాల్లో 100 చెరువును నింపుతామని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, రాజ్యసభ సభ్యులు కె. కేశవరావు, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి తదితరులున్నారు.







లక్ష మెజార్టీ లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పని చేయాలి

- కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకూ తగిన గుర్తింపు
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్త లక్ష మెజార్టీ లక్ష్యంతో ప్రజల్లోకి వెళ్లి విస్తృతంగా పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించి, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ డివిజన్ పార్టీ బూత్ స్థాయి కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్తా డివిజన్‌లోని ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, డివిజన్‌లో జరిగిన అభివృద్ధిని వివరించాలన్నారు. రాజేంద్రనగర్ డివిజన్‌లోని ప్రతీ పోలింగ్ బూత్ నుంచి పార్టీకి మెజార్టీ రావాలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ఒక్క బీఆర్ఎస్‌తోనే సాధ్యమని తెలిపారు. ఈ 15 రోజులు కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని అన్నారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకూ తగిన సమయంలో తప్పక గుర్తింపు లభిస్తుందని, కష్టకాలంలో వారికి పార్టీ అండగా



ఉంటుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మోసపూరిత వాగ్దానాలను కూడా ప్రజలకు వివరించాలని అన్నారు. 60 ఏండ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ చేయలేని అభివృద్ధిని, బీఆర్ఎస్ తొమ్మిదేండ్లలో చేసి చూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అర్చన, మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ధర్మారెడ్డి, కార్యదర్శి పలుగు చెరువు మహేష్, సీనియర్ నాయకుడు సామా ఇంద్రపాల్ రెడ్డి, పడమటి శ్రీధర్ రెడ్డి, అదిరాల పరమేష్, అనుముల జాన్ పాల్, రగడంపల్లి శ్రవణ్ కుమార్, బండారి శంకర్, జీవన్ దాస్, పుంజాల సాయిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్, నేతాజీ నగర్, వెంకటేశ్వర కాలనీలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ భారీ మెజార్టీతో గెలిపించాలని విస్తృతంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమ్‌దాస్‌గౌ డ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ ఎస్‌కి కంచుకోట అన్నారు. ఇక్కడ ఇతర పార్టీలకు డిపాజిట్లు కూడా రావాన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేసిన అభివృద్ధి చూసి ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేస్తారని ఆయన అన్నారు. మాయ మాటలు చెప్పే కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారని అన్నారు. ఈ ప్రచారంలో మాజీ కౌన్సిలర్ వెంకటేష్, సోమ శ్రీనివాస్ గుప్తా, రాముగౌడ్, సుధాకర్‌గౌడ్, మాధవరెడ్డి పాల్గొన్నారు.



మహేశ్వరంలో బీఆర్ఎస్‌కు తిరుగులేదు

- సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం
- ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి



నవతెలంగాణ-మహేశ్వరం

మహేశ్వరంలో బీఆర్ఎస్‌కు తిరుగులేదని, సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం అమీర్‌పేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన 16 మంది నాయకులు బీఆర్ఎస్ కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చేసి ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేశామని వివరించారు. నియోజకవర్గంలో ఇంకా అభివృద్ధి జరుగాలంటే మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారు వర్కల నర్సింహ్మా, రాజు, అగిరి ప్రవీణ్ గుప్త తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ వెంకటేశ్వం రెడ్డి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ యాదగిరిగౌడ్, ఎంపీటీసీ కుమారి రాయప్ప, ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్ సీనియర్ నాయకులు సుధాకర్‌రెడ్డి, వెంకటేష్, దేవరాం తదితరులు పాల్గొన్నారు.



ఆటో ఎత్తుకెళ్లిన నిందుతులు రిమాండ్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

నగదుతో పాటుగా ఆటో ఎత్తుకెళ్లిన నిందితులను రిమాండ్‌కు తరలించినట్టు నార్సింగ్ ఏసీపీ లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం మోకిలా పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన ఇస్నాపూర్ గ్రామానికి చెందిన షేక్ మొయినుద్దీన్, పటాన్ చెరువు బస్టాండ్ వద్ద రాత్రిపూట తన ఆటోతో కిరాయి కోసం ఉండగా, ఓ వ్యక్తితో పాటుగా మహిళ చిన్న పాపని ఎత్తుకొని అతని దగ్గరకు వచ్చారు. కొల్లూరుకు వెళ్లాలని రూ.1500లకు కిరాయి మాట్లాడుకుని ఆటోలో బయలుదేరారు. ఆటో డ్రైవర్‌కు దారి తెలియకపోవడంతో అతన్ని శంకర్‌పల్లి మీదుగా టంగుటూరు గ్రామ శివారులోకి తీసుకెళ్లారు. మధ్య రాత్రి అతనిపై దాడి చేసి అతని వద్ద ఉన్న రూ.11వేలు, సెల్‌ఫోన్ తో పాటుగా ఆటోను కూడా ఎత్తుకెళ్లారు.ఈ విషయంపై బాధితుడు షేక్ మొయినుద్దీన్ మోకిలా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంగళవారం ఉదయం గం. 9 ల ప్రాంతంలో ఇంద్రారెడ్డినగర్ సర్వీస్ రోడ్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇంద్రారెడ్డి నగర్‌లో నివాసం ఉండే నిందితులు శ్రీకాంత్, అలివేలును పట్టుకుని విచారించారు. వీరి వద్ద సాంసంగ్ సెల్ ఫోన్‌తో పాటుగా రూ. 2వేల నగదు, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. మోకిలా సిఐ నరేష్, శంకర్‌పల్లి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుతో పాటుగా సిబ్బందిని కూడా ఏసీపీ లక్ష్మీనారాయణ అభినందించారు. చోరీకి గురైన ఆటో వద్ద ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ నరేష్,డీఐ నాగరాజు తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

- కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరినట్టు కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాడురి రంగారెడ్డి, తుమ్మలూరు శ్రీనివాస్‌రెడ్డి, వేదిరే రాంరెడ్డి పార్టీలో చేశారు. ఈ కార్యక్రమంలో దండు హనుమంత్ రెడ్డి, మెండు వెంకట్ రెడ్డి, తంటు మధుసూదన్ రెడ్డి, మార గొని మాసయ్య గౌడ్,తాడురి రాజేందర్ రెడ్డి,మార సురేష్ ,రావుల రాఘవ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణను దోచుకుంటున్న దొరలను తరిమికొడుదాం





- టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ-షాబాద్

తెలంగాణను దోచుకు తింటున్న దొరలను తరిమి కొడదామని టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ సతీమణి జ్యోతి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని నాగరకుంట, మాచనపల్లి, అంతిరెడ్డి గూడ, ఆస్పల్లిగూడ, ఎల్గొండగూడ, మీరాపూర్, చర్లగూడ గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గడప గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ తీసుకువచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ప్రతాప్‌రెడ్డి, అనితాసురేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, పొన్న జయమ్మవెంకట్‌రెడ్డి, అశోక్, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు అశ్విని, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుక్క అడ్డు రావడంతో బైక్‌పై నుంచి కింద పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-శంకర్‌పల్లి

కుక్క అడ్డు రావడంతో బైక్‌పై నుంచి కిందపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన సోమవారం రాత్రి పొద్దు టూరు సమీపంలో జరిగింది. మోకిలా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం పులిమామిడి గ్రామానికి చెందిన శ్రీనివాస్(38) పని నిమిత్తం బైకుపై శేరిలింగం పల్లికి వెళ్లి, తిరిగి గ్రామానికి వెళ్తుతుండగా పొద్దుటూరు వద్దకు రాగానే కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి కిందపడి ఆయన తలకు తీవ్ర గాయాలై, అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం మోకిలా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

పిల్లలు శ్రద్ధగా చదివి వృద్ధిలోకి రావాలి

- ప్రధానోపాధ్యాయులు పగుడాల సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-షాబాద్

విద్యార్థులు శ్రద్ధగా చదివి వృద్ధిలోకి రావాలని మాంటిసోరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పగుడాల సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్ మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రు చిత్ర పటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వయంపరిపాల కార్యక్రమం, పలు క్రీడల్లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు విద్యార్థి దశ నుంచే కష్ట పడి బాగా చదివి, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులు స్వతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
బుధవారం | నవంబర్ 15 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యేగా పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- సీపీఐ(ఎం) ఆరుట్ల గ్రామ కమిటీ కార్యదర్శి గోపాల్



నవతెలంగాణ-మంచాల

ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి, సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) గ్రామ కమిటీ కార్యదర్శి పుల్లగళ్ళ గోపాల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడేందుకు సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించి, అసెంబ్లీకి పంపాలని కోరారు. ఓటర్లు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మార బుగ్గ రాములు, నాయకులు కొండిగారి శంకరయ్య, మద్దెల కృష్ణ, జోగు శేఖర్, నక్క మల్లేష్, ఆర్.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరంలో ఘనంగా రైతు వారోత్సవాలు

నవతెలంగాణ-మహేశ్వరం

మహేశ్వరంలో ప్రాథమిక రైతు సేవాసహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రైతు వారోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మెన్ మంచె పాండు యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్లు పొల్కం బాలయ్య, కడమోని ప్రభా కర్, జంగయ్య, సీఈవో షఫీ, బ్యాంకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలోనే పేదవారికి న్యాయం

- కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు పాశం సురేందర్‌గౌడ్



నవతెలంగాణ-ఆదిభట్ల

ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందనీ, ప్రతి ఒక్కరూ చెయ్యి గుర్తుకు ఓటేసి, కాంగ్రెస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ ఆదిభట్ల మున్సిపాలిటీ ఎంపీ పటేల్‌గూడా గ్రామాధ్యక్షులు పాశం సురేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఎంపీ పటేల్‌గూడాలో ఇంటింటికీ ప్రచరారం చేస్తూ, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు గౌని బాల్‌రాజ్‌గౌడ్, ఇబ్రహీంపట్నం మాజీ జడ్పీటీసీ పొట్టి ఐలయ్య, కౌన్సిలర్ కామాండ్ల యాదగిరి, బూత్ ఇన్‌చార్జి పొట్టి కల్యాణ్, కామాండ్ల వెంకట్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య సతీమణి జయమ్మ

నవతెలంగాణ-శంకర్‌పల్లి

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య సతీమణి కాలే జయమ్మ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం రామంతపూర్, లక్ష్మారెడ్డి గుడా గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటినుంచి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. చేవెళ్ల ప్రజలు మరొసారి కాలే యాదయ్యను ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు గోపాల్, మున్సిపల్ అధ్యక్షులు వాసుదేవ్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పాపారావు, లక్ష్మారెడ్డి గుడా గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, పార్టీ గ్రామాధ్యక్షులు, కార్యదర్శులు, లక్ష్మారెడ్డిగూడ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య
- మండల కేంద్రంలో ఇంటింటికీ ప్రచారం

నవతెలంగాణ-మంచాల

ప్రస్తుతం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య ఇబ్రహీంపట్నం నియోజక ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళ వారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల వాతావరణంలో పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యంగా గతంలో ఇబ్రహీంపట్నంలో



సీపీఐ(ఎం) అభ్యర్థులు ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచి ఈ ప్రాంతంలో పేద ప్రజల అభ్యున్నతి కోసం పని చేశారని గుర్తుచేశారు. అంతేకాకుండా భూమిలేని నిరుపేదలకు వేల ఎకరాల భూమిని పంచారని తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యలు పరిష్కారానికి ఎజెండాగా పని చేశారనీ వివరించారు. అసెంబ్లీనీ వేదికగా చేసుకుని పేద ప్రజలకు రావాల్సిన పథకాలు వారికి చేరవేయడంలో ఎనలేని కృషి చేశారని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో ప్రజలను విభజన చేస్తూ, రాజకీయం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యవసర ధరలు రోజురోజుకూ పెంచుతు ప్రజల ను ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. ముఖ్యంగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఓడించి సుత్తి కొడవలి సుక్క గుర్తుకు ఓటు వేసి పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలివేరు రాజు, గ్రామ కార్యదర్శి గడ్డం యాదగిరి, నాయకులు జంగయ్య, యాదయ్య, యాదగిరి, నాయకులు జంగయ్య, భాస్కర్, బాల్‌రాజ్, వెంకన్న పాల్గొన్నారు.

నేటి నుంచే గ్రామగ్రామానా సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచారం



- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ



నవతెలంగాణ-మంచాల

నేటి నుంచి సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ. నాగయ్య, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కా. జాన్‌వెస్లీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం మంచాల మండల కేంద్రంలోనీ కా. కాచం కృష్ణమూర్తి భవన్‌లో నిర్వహించిన మండల జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొన్ని మాట్లాడుతూ సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచాల మండలంలో ఈ నెల 15, 28, 29 మూడు రోజులు ప్రచారం, బైక్ యాత్ర ఈ నెల 20 న ఉంటుందన్నారు. అదేవిధంగా 26న భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభకు పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్ హాజరవుతున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతీ ఓటరు సుత్తి కొడవలి సుక్క గుర్తుకు ఓటేసీ, పగడాల యాదయ్యను అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు వెంకట్ రాములు, ధర్మనాయక్, మండల కార్యదర్శి నాగీళ్ల శ్యాంసుందర్, జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి శ్రీనివాస్‌రెడ్డి, కందుకూరి జగన్, గోరింకల నర్సింహ, రావుల జంగయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొర్ర శ్రీనివాస్ నాయక్, సిలివేరు రాజు, ఆర్.స్వామి, జపాల్ ఎంపీటీసీ లట్టుపల్లి చంద్ర శేఖర్‌రెడ్డి, చీదెడ్ సర్పంచ్ బైరీక రమాకాంత్‌రెడ్డిరెడ్డి, పార్టీ మండల కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శిలు, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే తెలంగాణ అంధకారమే

- జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి

నవతెలంగాణ-షాబాద్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అంధకారమవుతుందని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తిర్మలాపూర్, రేగడి దోస్వాడ, మగూడ, ఎట్ల ఎర్రవల్లి, తిమ్మారెడ్డిగూడ, వెంకమ్మగూడ తదితర గ్రామాల్లో ఎన్నిల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళ్లబొల్లి మాటలు విని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే గోసపడుతా మన్నారు. మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలో.. 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్



కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వం లో తొమ్మిదిన్న రేండ్లల్లో తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ ఫలాలు అందాలన్నా మళ్లీ కారు గుర్తుకు ఓటేసి అధికారం ఇవ్వాలన్నారు. సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్న మన ఎమ్మెల్యే అభ్యర్థి కాలే యాదయ్యను మెజా ర్టీతో గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్య క్షుడు నర్సింగ్ రావు, ఏఎంసీ మాజీ చైరన్లు నక్క శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, మండల కో-ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, నాయకులు సుధా యాదయ్య, రాజు గౌడ్ దేవేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
బుధవారం | నవంబర్ 15 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని దామాస్తపూర్ గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, శాంతప్ప, మాణిక్యం, ప్రభాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీ

- మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్





నవతెలంగాణ-ధారూరు

కాంగెస్ అధికారంలోకి రాగానే రైతులక రుణ మాఫీ అమలవుతుందని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని దోర్నాల్, అం పల్లి, కుమ్మరిపల్లి, రాజాపూర్, నాగారం, గురుదొడ్ల, గ్రామాల్లో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ మం గళవారం పార్టీ మండలాధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజ ల్లోకి వెళ్లి వివరించారు. ఆయన మాట్లాడుతూ.. కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు లకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. మహి ళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500లకే గ్యాస్ అందిస్తామన్నారు. ఏడాదికి రూ.15000 రైతులకు సాయం అందజేస్తామన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రె స్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీ రారెడ్డి, హనుమంత్ రెడ్డి, మాన్‌సింగ్, మండల మై నార్టీ ప్రెసిడెంట్ గఫర్ కిషోర్, ధర్మపుర్ సర్పంచ్ అని ల్, కావలి అంత్తయ్య వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు సునామీకి ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు







- అభివృద్ధికి మారు పేరు బీఆర్ఎస్
- మనోహర్ రెడ్డి మనకు అవసరమా?
- భయటోడు కావాల్నా ప్రజల్లో ఉండే మీ బిడ్డా కావాల్నా ?
- తాండూరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-యాలాల

రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సాధించే ఘన విజయ సునామీలో ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లం త అవుతాయని తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అ న్నారు. మంగళవారం యాలాల మండల పరిధిలో ని పేర్కంపల్లితండా, పేర్కంపల్లి, ఎన్కేపల్లి, అగ్గనూ ర్, మల్‌రెడ్డిపల్లి, లక్ష్మీనారాయణపూర్, బెన్నూర్, జక్కే పల్లి, ముకుందాపూర్, గ్రామాల్లో ప్రజాఆశీర్వాద యా త్రలో భాగంగా సుడిగాలి పర్యటన నిర్వహించారు. వివిధ గ్రామాల్లో రోడ్డు షోలో పాల్గొని ప్రజలను ఉత్తేజపరిచారు. వారు మాట్లాడుతూ..ప్రజా సంక్షేమ మే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రతి పథకాన్నీ అమలు చేస్తున్నారన్నారు. కారు ప్రచార హెూరులో ప్రత్యర్థు ల జెండాలు ఏ గ్రామంలోనూ కనిపించడం లేదన్నా రు. నియోజకవర్గ వ్యాప్తంగా ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గ్రామ గ్రామానా పార్టీ చేరికలే ఇందుకు నిదర్శనమ న్నారు. మూడవసారి హ్యాట్రిక్ సీఎంగా సీఎం కేసీ ఆర్ చరిత్రను లిఖించబోతున్నారన్నారు. తాండూరు గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. రైతులను, మహిళలను, ఏమాత్రమూ పట్టించుకోని కాంగ్రెస్‌కు ఓట్ల ద్వారా తగినబుద్ధి చెప్పి బొంద పెట్టాలన్నారు. స్థానికేతురుడైన కాంగ్రెస్ ఎమ్మెల్యే అ భ్యర్థి మనోహర్ రెడ్డి తాండూరు ప్రాంతానికి అవస రమా అని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలి పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేశ్వ రగుప్తా, మండలాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, రాష్ట్ర సీని యర్ నాయకులు కరణం పురుషోత్తంరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీని వాస్, తాండూర్ ఏఎంసి డైరెక్టర్ వెంకట్, యువనా యకులు ఎం. శ్రీనివాస్‌గౌడ్, అక్బర్‌బాబా, సర్పంచు లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంలో మర్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ పులిమద్ది సాయన్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ప్రసాద్ కుమార్ గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా, మండల నా యకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు





నవతెలంగాణ-కుల్కచర్ల /చౌడాపూర్

నేటి బాలలే రేపటి పౌరులు అని ప్రాథమిక పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచ ర్లు పద్మమ్మ, అనసూయ, లత అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్ల లో మాజీ ప్రధాని జవహర్ నెహ్రూ జయంతిని పురస్క రించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి బాలల దినోత్సవ వేడుకలను ఘ నంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యా యులు, బాలబాలికలు, తదితరులు పాల్గొన్నారు.

చౌడాపూర్ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేం ద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మి, అరుణ, అంగన్‌వాడీ టీచ ర్లు కల్పన, యాదబాయ్, ఆయాలు పద్మ, హన్మతబి, చెన్నమ్మ, బాలబాలికలు, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి మెతుకు ఆనంద్‌ను ఆశీర్వదించండి



నవతెలంగాణ-బంట్వారం

ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను ప్రజలు మరోసారి తమ అ మూల్యమైన ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపించాలని మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం చెరువు మల్లేశం అన్నారు. మంగళ వారం ఆయన మండల కేంద్రంలో ఇంటిటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాల మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ..కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకు లు సిరంపురం అనంతయ్య, ఎర్రఅనంతి, బీఆర్ఎస్ యువనాయకులు బామం డ్లపల్లి ప్రవీణ్, శ్రీకాంత్, శివకుమార్, అనిల్, కార్యకర్తలు తదితరులున్నారు.

'6 గ్యారంటీలు అందరికీ వర్తిస్తాయి'



నవతెలంగాణ-దోమ

కాంగ్రెస్ 6 గ్యారెంటీలు అందరికీ వర్తిస్తాయని బొంపల్లి కాంగ్రెస్ గ్రామ కార్యకర్తలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొంపల్లిలో ఇంటిం టికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని కార్యకర్తలు చేపట్టారు. కాంగ్రెస్ తలపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు. రా ష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ మాయమాటలను ప్రజ లు నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదకుటుంబాలకు అండగా ఉంటాం



- బీఆర్ఎస్ నాయకులు ఇస్మాయేల్
- పేద కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-పూడూర్

పేద ప్రజల అండగా ఎల్లప్పుడూ ఉంటామని మండల బీఆర్ఎస్ యువ నాయకులు ఇస్మాయేల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చంగో ముల్‌కు చెందిన పేద కుటుంబానికి రూ. 50 వేలు ఆర్థికసాయాన్ని అందజేశా రు. ఆయన మాట్లాడుతూ..పేద ప్రజలు కష్టాలు ఉంటే ఆదుకునేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. బీఆర్ఎస్ ప్రభు త్వంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు ఆలోచించి రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలన్నారు. అనంతరం అదే గ్రామానికి చెంది న సత్తయ్య కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నదని తెలుసుకుని రూ. 50 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. వారితోపాటు రమేష్ మన్నెగూడ రాజు తదితరులు ఉన్నారు

'ఎన్నికల హామీలను మరిచిన బీఆర్ఎస్'



నవతెలంగాణ-తాండూరు

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ ఏఐసీసీ అధికార ప్రతినిధి షమా మహమ్మద్ అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని ఎన్వీఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామిలన్నింటిని మరిచిందన్నారు. ప్రగతిభవన్, సెక్రటరీయేట్ కార్యాలయాలను మాత్రం నిర్మించుకున్నారన్నారు. కుటుంబ పాలనతో రాష్ట్రాని దోచుకున్నారన్నారు. దళితబంధులో ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడిన ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందన్నారు. కర్నాటకలో గ్యారెంటీ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కల్వ సుజాత తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ తిరస్కరణపై ఇండిపెండెంట్ అభ్యర్థి అభ్యంతరం



నవతెలంగాణ-పరిగి

ఎన్నికల నామినేషన్ పత్రాల పరిశీలనలో భాగంగా పరిగి ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయ కుమారి మొత్తం 26 నామినేషన్లకు గాను11 నామినేషన్‌లను తిరస్కరించింది. నామినేషన్ తిరస్కరణపై ఇండిపెండెంట్ అభ్యర్థి మహేశ్వరి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఇండిపెండెంట్ అభ్యర్థి మోల్గారి మహేశ్వరి మాట్లాడుతూ నేను ఇండిపెండెంట్ అభ్యర్థి గా నామినేషన్ వేశాను. నామినేషన్ల స్క్రూట్నీలో భాగంగా నామినేషన్‌ను ఎన్ని కల అధికారులు తిరస్కరించారు అని తెలిపారు. ఫాం 26 పూర్తిగా ఫిలప్ చేయలేదనే కారణం చూపుతూ నామినేషన్ తిరస్కరించారన్నారు. తన నామినేషన్ తిరస్కరించడంతో తనకు అన్యాయం జరిగిందని వాపోయారు. దీనిపై జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశామని ఆవేదన వ్యక్తం చేసింది. నామినేషన్ వేసేటప్పుడు కనీసం పరిశీలించకుండా చిన్న తప్పులు చూపుతూ తిరస్కరించడం చాలా భాధాకరమని ఆందోళన వ్యక్తం చేసింది. తిరస్కరణ విషయమై రిటర్నింగ్ అధికారిని వివరాలు అడిగితే సరైన సమాధానం చెప్పడం లేదని ఆరోపించింది. తనకు పూర్తి వివరాలు కావాలని, తనకు న్యాయం జరిగే వరకూ పోరాడుతానని స్పష్టం చేసింది.

బాలల దినోత్సవం వేడుకలు



నవతెలంగాణ-మియాపూర్

కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో మంగళవారం బాలల దినో త్సవం ఘనంగా నిర్వహించారు. వారం రోజులుగా పిల్లలకి జరిగిన వివిధ క్రీడల పోటీలు క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. హఫీజ్‌పేట్ విద్యార్థులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, మ్యాజిక్ షోలు విద్యార్థులు నిర్వహించారు. పోటీలో పాల్గొని విజయం సాధించిన వారికి బహుమతులు డా, నారాయణ బహూ కరించారు. వారు మాట్లాడుతూ సీఆర్ ఫౌండేషన్ బాల బాలికల అభివృద్ధి కోసం తోడ్పడుతుందన్నారు. కేవలం విద్యాభివృద్ధితోనే కాకుండా క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాలు అంశాల పట్లనూ ప్రోత్సహించాలన్నారు. డా.కే భారతి లైబ్రరీ సైన్స్ విభాగపతి, ప్రత్యేక అతిథిగా హాజర య్యారు. రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ కే.పూర్ణ చంద్రరావు అధ్యక్షత వహించారు. కో ఆర్డినేటర్ జమున, విజయలక్ష్మి, జ్యోత్స్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం విజయవంతం చేసిన వారికి పీజే చంద్రశేఖరరావు ధన్యవాదాలు తెలిపారు. మంచిపుస్తకం, సంఘుబాధ్యులు, పుస్తకాలను విద్యార్థులకు బహూరించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

- పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి
- మండలలో పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-పూడూర్

బీఆర్ఎస్ ప్రభుత్వం లోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయని పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం పూడూరు మండల పరిధిలోని అంగడి చిటెంపల్లి చంగోముల్, కుత్బుల్లాపూర్, మిట్టకాంకల్, కడుముర్, మేడికొండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ .. కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందన్నారు. పేదల అవసరాలను గుర్తించి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ముబారక్ కళ్యాణ లక్ష్మి రైతుబంధు రైతుబీమాలాంటి పథకాలు తెలంగాణ ప్రజానీకానికి ఇంతగా ఉపయోగపడ్డాయని అన్నారు. మరోసారి అవకాశం ఇస్తే పరిగి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలను అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం, పరిగి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి జి నాగేందర్ గౌడ్, జడ్పీటీసీ మలిపెద్ది మేఘమాల ప్రభాకర్ గుప్తా కొండాపురం హరీశ్వర్ రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎండి అజారుద్దీన్, మండల నాయకులు రైహీస్ ఖాన్, ఇస్మాయిల్ మండల సర్పంచ్ యువ సంఘ అధ్యక్షులు అనంతరెడ్డి, నాయకులు దేవనోనీ గూడ వెంకటయ్య, సత్యనారాయణ, సర్పంచ్ బుచ్చన్న, మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండాపురం హరీశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు చిన్నప్ప, మాణిక్యం గౌడ్ యాదవ్ రెడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గెలిపించండి.. రాజేంద్రనగర్ రూపురేఖలు మారుస్తా





- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్
- శంషాబాద్ మండలంలో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-శంషాబాద్

కాంగ్రెస్‌కి ఓటు వేసి తనను గెలిపిస్తే రాజేంద్ర నగర్ నియోజకవర్గం రూపు రేఖలు మారుస్తానని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ అన్నారు. రెండో రోజు మంగళవారం మండల పరిధిలోని పెద్ద గోల్కొండ, బహదూర్ గూడ, లక్ష్మి తండా, చిన్నగోల్కొండ, హామీ దుల్లానగర్, రహీద్ గూడ, పోశెట్టిగూడ, సంగీగూడ, శంకరాపురం, కొత్త తండా, పెద్ద షాపూర్ తండా, గండిగూడ, ఘాన్సిమీయగూడ గ్రామాలలో రోడ్‌షోలతో విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డం శేఖర్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శంషాబాద్‌లో అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్నప్పటికీ బీఆర్ఎస్‌లో పాలనలో అభివృద్ధి జరగలేదన్నారు. ఎక్కడ చూసినా అధ్వాన్నంగా రోడ్లు, అంతర్గత డ్రయినేజీ, తాగునీటి సమస్యలు రాజ్యమేలుతున్నాయన్నారు. మండలంతోపాటు మున్సిపాలిటీలో అభివృద్ధిని పాలకులు పట్టించు కోలేదన్నారు. విద్య, వైద్య రంగం కూనరిల్లుతోంద న్నారు. హమీదుల్లా నగర్‌లో కేవలం 20 డబుల్ బెడ్రూంలు ఇస్తే ఎవరికీ సరిపోతాయని ప్రశ్నించారు. శంషాబాద్‌లో ఐదు చోట్ల వేలాది రాజీవ్ గృహకల్ప ఇల్లు, ప్రతి గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. దళిత బంధు, బీసీ బంధు అధికా ర పార్టీ నాయకులకు కార్యకర్తలు మాత్రమే ఇచ్చారని అన్నారు. అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు.

కాంగ్రెస్ వస్తేనే భవిష్యత్తు : చెక్కల ఎల్లయ్య ముదిరాజ్

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే స్థిరమైన అభివృద్ధి ప్రజలకు భవిష్యత్తు ఉంటుందని లేకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మాజీ ఎంపీపీ పెద్ద షాపూర్ ఎంపీటీసీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ఇచ్చిన ఇండ్ల స్థలాలు, రాజీవ్ గృహకల్ప ఇండ్లు, మహిళలకు ఆర్థిక సహాయం ఉచిత బస్ పాస్ సౌకర్యం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నెరవేరుతాయని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్, పట్టణ అధ్యక్షులు సంజయ్‌యా దవ్, ఉపాధ్యక్షులు కోటేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చిలకమర్రి మహేందర్ ముదిరాజ్, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఆనంద్, సర్పంచులు కమోనిబాయి లక్ష్మయ్య, చెక్కల చంద్రశేఖర్ ముదిరా జ్, హస్లీ రాములు, ఎంపీటీసీలు వై.సంగీత సిద్దేశ్వర్, తొంట గౌతమి అశోక్, మైలారం సులోచన, జగన్మోహన్, జహంగీర్ ఖాన్, అక్రమ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పైలెట్ సతీమణి ఇంటింటా ప్రచారం



- తాండూరు అభివృద్ధి చేసింది రోహిత్ రెడ్డినే
- మరోసారి ఆశీర్వదించి గెలిపించండి
- మరింత అభివృద్ధి చేసి చూపిస్తాడు

నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి అన్నారు. మంగళవారం పాత తాండూర్‌లో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి,పైలెట్ విజయం కోసం మున్సిపల్ కౌన్సిలర్ శోభారాణితో కలిసి ఇంటింటికి తిరుగుతూ.. ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి ఓటు వేయాలన్నారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి తిరుగుతూ.... రోహిత్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను తెచ్చిన ఘనత రోహిత్ రెడ్డి కే దక్కిందని అన్నారు. కాలుష్య రహిత తాండూరు గా మర్చి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడని వార్డ్ ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో మరో సారి రోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో తాండూరు లో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-బంట్వారం

వికారాబాద్ జిల్లా కేం ద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే మెతు కు ఆనంద్ సమక్షంలో మంగళవారం మండలం వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి వారి అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్‌లో 6 గ్యారంటీలను అమలుచేస్తామని అంటున్నారు కానీ పార్టీ నాయకులకు పార్టీలో గ్యారంటీ లేదన్నారు. కాంగ్రెస్‌లో తమకు ప్రా ధాన్యత లేకపోవడం వలన పార్టీనీ వీడి ఎమ్మెల్యే ఆనంద్ నాయకత్వాన బీఆర్ ఎస్ కోసం అహర్నిశలు కష్టపడుతూ భారీ మెజార్టీని అందిస్తామన్నారు.

ఇబ్రహీంపట్నంపై సీఎంకు అపారమైన ప్రేమ





- అధిక నిధులు ఇచ్చి ఆదుకున్నారు
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అపారమైన ప్రేమ ఉందని స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. తనకు ఇచ్చిన మాట ప్రకారమే వేల కోట్ల నిధులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి కేటాయించి అభివృద్ధి చేశారన్నారు. బీఎన్ రెడ్డి నగర్ నుంచి ఇబ్రహీంపట్నం వరకు నాలుగు లైన్ల రోడ్లు చేయడం జరిగిందన్నారు. పాక్స్‌కాన్ కంపెనీని నియోజకవర్గానికి తీసుకువచ్చి యువతకు నిరుద్యోగ సమస్యని పరిష్కరించారన్నారు. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 30 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కోసం కొంగరకలాన్, ఎలిమినేడు తాళ్ల గూడ, మొండిగౌరెల్లి ప్రాంతాల్లో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గంలో పీజీ, ఐటీఐ కాలేజీ ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. అదే విధంగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు సీఎం కేసీఆర్ మెట్రో రైలు ఏర్పాటు చేస్తానన్న వాగ్దానం మేరకు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కోరారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి వినతులకు సానుకూలంగా సీఎం స్పందించారు. కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, రాజ్యసభ సభ్యులు కె. కేశవరావు, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి తదితరులున్నారు.

సీఎం సభలో సీటీల లొల్లి

- ఇదేం పద్ధతి అంటూ జనంపై కేసీఆర్ ఆగ్రహం
- ఆగుండ్రి.. చెప్పేది వినుండి



ముఖ్యమంత్రి ఎప్పుడు మాట్లాడిన అభిమానులు కేరింతలు కొట్టడొ, సభలో విజిల్స్ వేయడం, చప్పట్లు కొట్టడం సర్వసాధారణం. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడుతుంటే ఎవరైనా విజిల్స్ వేయాల్సిందే. ఆయన మాటలకు ఫిదా కావాల్సిందే. ఇబ్రహీంపట్నం ఎన్నికల ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడుతుంటే పలుమార్లు ప్రజలు నినాదాలు వేస్తుంటే కేసీఆర్ మందలించారు. కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి, బీఆర్ఎస్ జిందాబాద్ అనే నినాదాలు చేశారు. పలు మార్లు వారిని మందలించారు. ఇంతలోనే రోడ్డుపై డీజే సౌండ్‌లో వేళ్తున్న వాహాన్ని ఆపాలని సీఎం కోరారు. "డీజే సౌండ్‌ఎక్కడిది. మనోడిదా? మందోడిడా? నేను ఈడ మొత్తుకుంటుంటే.. వాడు ఆడ మొత్తుకుంటుండు. జనం ఎవల మాట వినాలే. వాడిని ఆపమని చెప్పుండి' అని కేసీఆర్ చలోక్తులు విసిరారు.

ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గెలుపు ఖాయం



కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్ రావు ప్రచారం

నవతెలంగాణ-గండిపేట్

ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గెలుపు కోసం ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్టు నార్సింగి కౌన్సిలర్ డాక్టర్ పత్తి శ్రీకాంత్‌రావు అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీలోని 6వ వార్డులో కార్యకర్తలు నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గెలుపు తోటే అభివృద్ధి సాధ్యమౌతుందని ప్రజలందరూ ఎమ్మెల్యేకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. పదేండ్ల నుంచి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నార్సింగి మున్సిపాలిటీని అభివృద్ధిలో రూపురేఖలు మార్చినట్టు తెలిపారు. ప్రతిపక్షాలు చెప్పే మాయ మాటలను నమ్మొద్దని ఓటర్లను కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి ప్రకాష్‌గౌడ్‌ను తిరిగి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు దయానంద్, నాయకులు స్వరూప్, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జోరు

- గులాబీ మయంగా మారిన తిమ్మాపూర్
- కౌన్సిలర్స్ చంద్రకళ రాజేందర్‌గౌడ్, కోస్గి శ్రీనివాస్

నవతెలంగాణ-కొత్తూరు

కొత్తూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ప్రచార హెూరు పెంచింది. కౌన్సిలర్లు చింతకింది చంద్రకళ రాజేందర్‌గౌడ్, కోస్గి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించింది. తిమ్మాపూర్ ప్రధాన వీధులు గులాబీ మయంగా మారాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వాటి ఫలాల గురించి ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వస్తే కరెంటు కష్టాలు తప్పవని అన్నారు. మూడు గంటలు ఇచ్చే కాంగ్రెస్ కావాలో 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలో తెలుసుకోవాల్సిన అవసరం ఆసన్నమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మారెక్కడ అమలు కావడం లేదని తెలిపారు. పట్టణాలకు దీటుగా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సంక్షేమం కోసం కోట్లాది రూపాయల నిధులు వెచ్చించిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవని కర్ణాటక పరిస్థితులే ఇక్కడ పునరావృతం అవుతాయని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు కర్ణాటక,



మహారాష్ట్ర, గుజరాత్ లలో విద్యుత్ సరఫరా 3 నుండి 6 గంటలేనని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు మాదారం నరసింహ గౌడ్, సోమ్లా నాయక్, సదానంద్ గౌడ్, గోవింద్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, రవి నాయక్, సిటీ కేబుల్ వెంకటేష్, బండి శ్రావణ్, ఆంజనేయులు గౌడ్, కరోళ్ళ లక్ష్మయ్య, జోగు బాలరాజ్, జంగ గళ్ళ శివకుమార్, శివ చారి, జంగ గళ్ళ కృష్ణయ్య, బ్యాగరీ యాదయ్య జాండగూడెం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వడంలో బీఆర్ఎస్ విఫలం

- హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

నవతెలంగాణ-షాద్‌నగర్

ఓట్ల కోసం తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి ఉందని, అమలు కానీ హామీలతో మరొక్కసారి తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ అభ్యర్థి అందె బాబయ్య విజయ సంకల్ప సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఈటల రాజేందర్ హాజరై మాట్లాడారు. ప్రతి గ్రామంలో విచ్చల విడిగా మద్యం అమ్ముతున్నారని, ప్రజలను తగుబోతులుగా మార్చి సంవత్సరానికి పెద్ద మొత్తం డబ్బులు జమ చేసుకుంటున్నారని ఆరోపించారు. ఓటు హక్కును డబ్బులు, మద్యానికి అమ్ముకోకుండా అభివృద్ధి చేసే నాయకులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీ వర్ధన్‌రెడ్డి, కమ్మరి భూపాలచారి, వెంకటేష్ గుప్తా, శ్రీశైలం, కురుమయ్య, శంకర్, వెంకటేష్, వెంకన్న, శంకర్ నాయక్, పాతపల్లి కృష్ణారెడ్డి, మనోహర్‌రెడ్డి, అంచ రాములు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



నోరు అదుపులో పెట్టుకోకపోతే తాటతీస్తాం

- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-కొత్తూరు

నోటికి వచ్చింది మాట్లాడితే తాను పెద్ద నాయకుడిని అయిపోతానని అనుకోవడం అవివేకమని చిన్న పెద్ద తేడా తెలుసుకొని మసులుకోకపోతే తాటతీస్తామని కాంగ్రెస్ నాయకుడు ఎర్రోళ్ల జగన్‌ను బీఆర్ఎస్ నాయకులు మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి హెచ్చరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పెంటనోళ్ల గణేష్, దేశాల జైపాల్, ఎంపిటిసి కృష్ణయ్య మాట్లాడారు. మా నాయకుడు నవీన్‌రెడ్డిని నాలుక కోస్తానని అనేంత స్థాయి నీది కాదని పిచ్చి కుక్కల మాట్లాడితే మా కార్యకర్తలు నీ తాట తీస్తారని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ పార్టీలో పని చేస్తూ పెంజర్ల లో ఖాళీ స్థలాన్ని ఆక్రమించి తన భార్య పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని విషయం తెలిసి ఎమ్మార్పీఎస్ నుండి ఆ పార్టీ అధినాయకత్వం సస్పెండ్ చేసిందని గుర్తు చేశారు. అక్కడినుండి బీఎస్పీ పార్టీలోకి వెళ్లి అక్కడ చెల్లక డబ్బులకు ఆశపడి కాంగ్రెస్ పార్టీలో చేరాడని విమర్శించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, ఎంపీటీసీ చింతకింది రాజేందర్ గౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మామిడి దామోదర్ రెడ్డి, మండల కార్యదర్శి బి రాజు, పెంజర్ల బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సత్తయ్య, కర్రోల్ల లక్ష్మయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పెంజర్లలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-కొత్తూరు

మండలంలోని పెంజర్ల గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు చెక్కల సత్తయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు వాటి ఫలాల గురించి ప్రజలకు వివరించారు. అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనం బాలరాజ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, దేశాల భీమయ్య, బీఆర్ఎస్ మండల కార్యదర్శి రాజు, నాయకులు సురేష్, నూరుద్దీన్, దస్తగిరి, వెంకట్ రాములు, మల్లయ్య అనంతచారి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్

- రాష్ట్ర ఎన్నికల జాయింట్ సీఈఓ సర్ఫరాజ్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంయుక్త సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్ జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణ అంశాలలో భాగంగా మంగళవారం రాష్ట్ర ఎన్నికల సంయుక్త సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్ ఆయా జిల్లాల కలెక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. వెబ్ క్యాస్టింగ్, ఓటర్లకు స్లిప్పుల పంపిణీ తదితర వాటిపై సూచనలు చేశారు. వెబ్ క్యాస్టింగ్ కోసం సరిపడా సిబ్బందిని నియమిస్తూ, ఇంజినీరింగ్ కళాశాలలు, ఐటీఐ తదితర సంస్థలకు చెందిన విద్యార్థుల సేవలను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో వెబ్ క్యాస్టింగ్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్‌కు సరిపడా వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. కాగా, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఓటరు జాబితాను అందించి వారి నుంచి అక్‌నాలెడ్జ్‌మెంట్ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పోలింగ్‌కు కొన్ని రోజుల ముందే ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉందనే వివరాలను తెలిపే ఓటరు స్లిప్స్ పంపిణీ చేయించాలని సూచించారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాల మార్పు జరిగిన ప్రదేశాల్లో ప్రతి ఓటరుకు వారి ఓటు వివరాలతో కూడిన చీటీలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ మీటింగ్‌లో కలెక్టర్ భారతి హొలికేరి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్‌లో గులాబీ జెండా ఎగరేస్తాం





- గండిపేట మండలాధ్యక్షులు రామేశ్వరం నరసింహ
- మండల టీం ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం

నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్‌లో తప్పనిసరిగా గులాబీ జెండాను ఎగరేస్తామని బీఆర్ఎస్ గండిపేట్ మండలాధ్యక్షులు రామేశ్వరం నరసింహ అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీలోని వట్టినాగులపల్లి గ్రామంలో నార్సింగి చైర్‌పర్సన్ రేఖ యాదగిరి, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, మాజీ ఎంపీటీసీ నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రకాష్‌గౌడ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ముచ్చటగా నాలుగోసారి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను తిరిగి గెలిపించుకుంటామని అన్నారు. ప్రకాష్‌గౌడ్ గెలుపుతోనే వట్టినాగులపల్లి గ్రామ ప్రజల సమస్యలను, విప్రో బాధితుల న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన విప్రో బాధితులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వారికి డబుల్ బెడ్ రూములు ఇతర సమస్యలను పరిష్కరించేందుకు కేటీఆర్ హరీష్ రావుతో మాట్లాడి గెలిచిన వెంటనే సమస్య పరిష్కరిస్తామన్నారు. అందుకు ఈసారి తప్పనిసరిగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 30న కారు గుర్తుకు ఓటు వేసి ప్రకాష్ అన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, చైర్ పర్సన్ రేఖా యాదగిరి, వైస్ చైర్మన్లు వెంకటేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, కమలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు నాగేష్ యాదవ్, వెంకటేష్, మాజీ డైరెక్టర్లు పరివేద రాజు, డైరెక్టర్లు వేణుగోపాల్ రెడ్డి, మహేష్ రెడ్డి, కౌన్సిలర్ శివారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు బక్కని సాయికుమార్, సింగిల్ విండో చైర్మన్ తోల్కట్ట, కృష్ణ బిక్షపతి, విశ్వనాథ్, నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు




రాజకీయం రసవత్తరం

- 2009, 2018లో రంగారెడ్డిని..
- 2014లో మల్‌రెడ్డి రాంరెడ్డిని ఓడించిన కిషన్‌రెడ్డి
- 2023లోనూ మల్‌రెడ్డి , మంచిరెడ్డి ఫైట్
- నాలుగు పర్యాయాలు రెండు కుటుంబాల మధ్యనే పోటీ
- ఇద్దరికీ గట్టి పోటీ ఇస్తున్న సీపీఐ(ఎం)

2009 మొదలు.. 2023 వరకు, నాలుగు పర్యాయాలు రెండు కుటుంబాల మధ్యనే పోటీ నడుస్తుంది. మళ్లీ వారే తలపడుతున్నారు. ఈ సారి ఓడిస్తానని ఒకరంటుంటే.. మళ్లీ ఓడిస్తానని మరొకరు శపథం చేస్తున్నారు. దాంతో ఇబ్రహీంపట్నం సెగ్మెంట్ రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. 2009, 2018లో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేతిలో మల్‌రెడ్డి రంగారెడ్డి ఓటమిని చవిచూస్తే.. 2014లో మల్‌రెడ్డి రాంరెడ్డిని ఓడించారు. 2023లోనూ మల్‌రెడ్డి రంగారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తలపడుతున్నారు. హోరాహోరీ పోరులో గెలుపెవరితో అనిఎదురు చూస్తుంటే.. సీపీఐ(ఎం) అభ్యర్థి పి.యాదయ్య ఇద్దరికీ గట్టి పోటీ ఇస్తున్నారు.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి













నియోజవకర్గ ఓటర్లు...

మొత్తం ఓటర్లు 3,10,686, పురుషులు : 1,57.740, మహిళలు 1,52,917, ఇతరులు 29 ఉన్నారు. ఈ నియోజకవర్గంలోని మండలాలు ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలున్నాయి. ఇక మున్సిపాలిటీలు ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం, తుర్కయాంజాల్, పెద్దఅంబర్‌పేట ఉన్నాయి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అర్బన్, సెమీ అర్బన్ నియోజకర్గంగా ఉంది. హైదరాబాద్‌కు కూతవేటు దూరంలోనే ఉంది. రాష్ట్ర రాజకీయాలు కూడా ప్రత్యక్షంగా ఈ నియోజకవర్గంపై ప్రభావం చూపుతుంది. ఈ స్థానానికి జరిగిన ఎన్నికల్లో పీడీఎఫ్, కాంగ్రెస్, సీపీఐ(ఎం), టీడీపీ, బీఆర్ఎస్ ప్రాతినిధ్యం వహించాయి. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పోటీలో ఉన్నారు. సీపీఐ(ఎం) నుంచి పి.యాదయ్య మూడో సారి పోటీ చేస్తున్నారు. బీఎస్పీ నుండి గొరిగె మల్లేష్ యాదవ్, ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) నుండి తులసిగారి రవిందర్, బీజేపీ నుంచి మొదటిసారి నోముల దయానంద్ గౌడ్ పోటీ పడుతున్నారు.

వ్యక్తిగత ఇమేజ్.. ప్రభుత్వ సంక్షేమం

బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాత్రం వ్యక్తిగత ఇమేజ్, ప్రభుత్వ సంక్షేమ పాలనను నమ్ముకున్నారు. ఏడాది ముందు నుంచే ఎన్నికల శంఖారవాన్ని పూరించారు. ఇన్నాళ్లు చేసిన అభివృద్ధి, ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమ ఫలాలు, ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాలను గెలిపిస్తాయంటున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, ఉన్నతాధికారులతో సఖ్యత ఆయన సొంతం. ఈ ప్రాంతానికి జిల్లా కలెక్టరేట్‌ను తీసుకురావడం, పలు పరిశ్రమలను తీసుకువచ్చారన్న పేరుంది. పారిశ్రామికంగా ముందుకు పోతున్నామనేది ఆయన నమ్ముకున్నారు. అంతే కాకుండా పార్టీ అధినేత కేసీఆర్‌ను ఇబ్రహీంపట్నం రప్పించారు. ప్రజాఆశీర్వాద సభ నిర్వహించారు. గులాబీ శ్రేణుల్లో జోష్ నింపారు. ఓటింగ్‌కు ఒకటి, రెండు రోజుల ముందు కేటీఆర్‌తో రోడ్‌షో నిర్వహించేందుకు ప్రణాళికలు వేస్తున్నారు.

కాంగ్రెస్ పవనాలపైనే రంగారెడ్డి ఆశలు..

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ముందునుండి బలమైన క్యాడర్ ఉన్నపటికీ అనైక్యత పట్టి పీడిస్తుంది. మూడు పర్యాయాలు ఓటమిపాలైన మల్‌రెడ్డి ఈ సారి ఖచ్చితంగా గెలిచేందుకు పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేసుకునే పనిలో పడ్డారు. ఇతర పార్టీల్లోని అసంతృప్తి వాదులను పార్టీలో చేర్చుకుంటున్నారు. పార్టీలో అలిగిన నేతలను కలుస్తున్నారు. మూడు పర్యాయాలు ఉన్న ఎమ్మెల్యేను ఓడించాలని, తనకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ప్రభుత్వ ఇచ్చిన హామీల అమలు తీరును ప్రజలకు వివరిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత తనకు కలిసి వస్తుందని నమ్మకంతో ఉన్నారు. కాంగ్రెస్ ప్రకటిస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తున్నారు. రేవంత్‌రెడ్డి లేక, ప్రియాంక గాంధీని రప్పించి భారీ బహిరంగ సభ నిర్వహించే యోచనలో ఉన్నట్టు తెలుస్తుంది.

ప్రజా ఉద్యమాల మార్గదర్శిగా సీపీఐ(ఎం)..

ప్రజాఉద్యమాల మార్గదర్శిగా సీపీఐ(ఎం) ఎన్నికల్లో దూసుకుపోతోంది. ప్రజానాట్యమండలి కళాకారులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర నాయకత్వం గ్రామాలను కేంద్రంగా చేసుకుని ప్రచారం సాగిస్తున్నారు. సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నాగయ్య, జాన్‌వెస్లీ, రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి భూపాల్, రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామాల్లో విస్తృత ప్రచారాన్ని సాగిస్తున్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, పంచాయతీ, మున్సిపల్ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులను కలుస్తున్నారు. వ్యవసాయ కార్మికులు, రైతాంగం కలిసి వస్తుంది.

ఇప్పటివరకు ఎన్నికైన శాసనసభ్యులు

1952-1957లో	పాపిరెడ్డి, గౌతం(ద్విసభ)	కాంగ్రెస్
1957-1962లో	లక్ష్మీనర్సయ్య	కాంగ్రెస్
1962-1967లో	లక్ష్మీనర్సయ్య	కాంగ్రెస్
1967-1972లో	లక్ష్మీనర్సయ్య	కాంగ్రెస్
1972-1977లో	అనంతరెడ్డి	కాంగ్రెస్
1978-1981లో	సుమత్రాదేవి	కాంగ్రెస్
1981లో సుమిత్రాదేవి మరణంలో ఉప్ప ఎన్నికలు వచ్చాయి.		
1981-1983లో	ఏజీ కృష్ణ	కాంగ్రెస్
1983-1985లో	ఏజీ కృష్ణ	కాంగ్రెస్
1985-1989లో	సత్యనారాయణ	టీడీపీ
1989-1994లో	కొండిగారి రాములు	సీపీఐ(ఎం)
1994-1999లో	కొండిగారి రాములు	సీపీఐ(ఎం)
1999-2004లో	కొండ్రు పుష్పలీల	టీడీపీ
2004-2009లో	మస్కు నర్సింహ	సీపీఐ(ఎం)
2009-2014లో	మంచిరెడ్డి కిషన్‌రెడ్డి	టీడీపీ
2014-2018లో	మంచిరెడ్డి కిషన్‌రెడ్డి	టీడీపీ)
2018-ప్రస్తుతం వరకు	మంచిరెడ్డి కిషన్‌రెడ్డి	బీఆర్ఎస్

మోసపూరిత హామీలను ప్రజలు నమ్మరు





టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-ఆమనగల్

ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పే మోసపూరిత హామీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్ ఆధ్వర్యంలో కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ హాజరై మాట్లాడారు. పూటకో పథకంతో పది సంవత్సరాలుగా మభ్యపెడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. అందుకోసం ప్రతి ఒక్కరు కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా నిలిచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ రుణం తీర్చుకోవాలి ఆయన చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కమ్లి మోత్యా నాయక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు కిషన్ నాయక్, వినోద్, తులసి రామ్, అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కసిరెడ్డి మాధవి నారాయణరెడ్డి ఇంటింటి ప్రచారం.

ఆమనగల్ పట్టణంలోని శ్రీకాంత్ కాలనీ, పోస్టాఫీసు, విద్యానగర్ కాలనీల్లో మంగళవారం కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి కసిరెడ్డి మాధవి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన తన భర్త కసిరెడ్డి నారాయణరెడ్డిని మద్దతుగా నిలిచి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఖారా దేవుతూ, బట్టలు కుడ్తూ, ఇస్త్రీ చేస్తూ, చాయ్, పండ్లు అమ్ముతూ మాధవి రెడ్డి నిర్వహించిన ప్రచారం ఓటర్లను ఆకట్టుకుంది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వస్పుల జంగయ్య, మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, సీనియర్ నాయకులు కష్ణ నాయక్, అలీం, ఖాదర్, కాలే మల్లయ్య, రహీం, వెంకటేష్, ఎంగలి ప్రసాద్, అయ్యూబ్, కరీం, నాసర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం





- ఇంటర్నేషనల్ కిడ్స్ ఫిలిం ఫెస్టివల్
- పిల్లలతో కలిసి ఫిలింను తిలకించిన తల్లిదండ్రులు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం సమీపంలోని హెచ్ఆర్డీ పాఠశాలలో ఇంటర్నేషనల్ కిడ్స్ ఫిలిం ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సినిమాను చూసే విధంగా ఏర్పాటు చేశారు. ప్రొజెక్టర్ ద్వారా పిల్లలకు ఉపయోగపడే సినిమాలను ప్రదర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతుల వారీగా రెండు గంటల చొప్పున సినిమాను ప్రదర్శించారు. తల్లిదండ్రులు, విద్యార్థులు కూర్చొని సినిమాను తిలకించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల మధ్య స్నేహభావం పెరుగుతుందని పాఠశాల డైరెక్టర్ అనురాధ మనోహర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను మరింత మెరుగుపరిచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని పిలుపునిచ్చారు. చిన్నారుల మేధస్సును పెంచేందుకు హెచ్ఆర్డీ విద్యాసంస్థ అనేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. పిల్లలను మానసికంగా, శారీరకంగా బలపడేందుకు దోహదం చేస్తాయన్నారు. అందులో భాగంగానే బాలల దినోత్సవాన్ని ఒక పండగ వాతావరణంలో నిర్వహించుకున్నట్లు చెప్పారు. బాలల దినోత్సవం ఔనత్యాన్ని పిల్లలకు గుర్తు చేస్తూ ఇలాంటి ఫెస్టివల్స్‌ను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పిల్లల మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు బేరీజు వేస్తున్నామన్నారు. కేవలం బట్టీ చదువులకే పరిమితం కాకుండా వారి ఆసక్తులను బట్టి విద్యాబోధన కొనసాగిస్తున్నామని వివరించారు. తల్లిదండ్రుల సైతం తమ పిల్లల పట్ల కేవలం చదువులనే కాకుండా శారీరక మానసిక ఆరోగ్య పరంగా ఎదిగే విధంగా తగు చర్యలు తీసుకుంటే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించిన వారమవుతామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధురి గ్యాన్ చందని, ఉపాధ్యాయ బందం తదితరులు ఉన్నారు.

అభివృద్ధి చేసిన పార్టీని ఆదరించండి



- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి
- ఆమనగల్ మున్సిపాలిటీతో పాటు మంగళపల్లిలో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ ను ఆదరించాలని కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆమనగల్ మున్సిపాలిటీ లోని 13వ వార్డులో స్థానిక నాయకులతో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని తూచ తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా



నిలవాలని కోరారు. కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిని మరోసారి ఆశీర్వదించి గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా పంపాలని వారు ఓటర్లను వేడుకున్నారు. అదేవిధంగా మండలంలోని మంగళపల్లి, చెన్నకేశవ కాలనీలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలకు మోసపోకుండా కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధికి అండగా నిలవాలని వారు ప్రజలను ప్రాధేయ పడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు, నేనావత్ పత్య నాయక్, వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మెన్ తోట గిరి యాదవ్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు నిట్ట నారాయణ, రాంనుంతల సర్పంచ్ వడ్త్యావత్ సోనా శ్రీను నాయక్, ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, సరిత పంతు నాయక్, నాయకులు సయ్యద్ ఖలీల్, జహంగీర్, వడ్డే వెంకటేష్, చలిచీమల సతీష్, ఎనుముల రమేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

- పాల్గొన్న పీఏసీఎస్ సీవో ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి, తలకొండపల్లి, పడకల్, వెల్జాల్ గ్రామాల్లో మంగళవారం వడ్లు, వరి కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ సీవో ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసకపోకుండా వరి కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే సహించం

- కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం
- బండ్లగూడ కమిషనర్ శరత్ చంద్ర

నవతెలంగాణ-గండిపేట్

ఎన్నికల సమయంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని బండ్లగూడ మున్సిపల్ కమిషనర్ బి శరత్ చంద్ర అన్నారు. మంగళవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ వివిధ శాఖల అధికారులు ఎలక్ట్రికల్ తాగునీరు శానిటేషన్ సమస్యలపై అధికారులతో సమీక్ష సమావేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ముందస్తు అనుమతి లేకుండా విధి నిర్వహణకు రాకుండా ఎవరైనా డుమ్మా కొడితే వారిపై చర్యలు తప్పమన్నారు. కార్యక్రమంలో డి యాదయ్య, ఏఈ రాజకుమార్, ఎలక్ట్రిసిటీ , తాగునీటి, శానిటేషన్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నేతలు

నవతెలంగాణ-ఆమనగల్




కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామానికి చెందిన ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ సోదరుడు యాట బాల్ రాజ్ మంగళవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తదితరులు బాల్ రాజ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. యాట నర్సింహతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రచారంలో గడ్డం ప్రసాద్ దూకుడు

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ గ్రామానికి వెళ్లిన ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. రెండు దఫాలు ఓడిపోయినప్పటికీ ప్రజాసేవే లక్ష్యంగా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు గలమెత్తి ప్రజా సమస్యలపై పోరాటం చేయడం ప్రసాద్ కుమార్‌కు ప్రజల్లో మంచి పేరు తెచ్చిపెట్టాయి. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు వచ్చిన తన జీవితం ప్రజాసేవకే అంకితం అని భావించిన ప్రసాద్‌కుమార్‌ను ఈసారి ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని చెబుతున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని ఆయన ప్రజలకు తెలియపరుస్తూ.. తెలంగాణ ఇచ్చిన





సోనియా గాంధీ కి ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని ఆమె రుణం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే చేసిందేమీ లేదన్న విషయాన్ని ప్రజలు పసిగట్టారని, జరగబోయే ఎన్నికల్లో ప్రజలు తనను ఆదరించి అధిక మెజారిటీ అందిస్తారని ప్రసాద్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమానికి గ్రామ గెరిగేట్‌పల్లి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి.. కాంగ్రెస్ నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ ముక్తాహర్ షరీఫ్, కౌన్సిలర్లు చందర్‌నాయక్, మురళి, దేవి రెడ్యానాయక్, నాయకులు సామ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ మున్సిపల్‌లో జోరుగా ప్రచారం

వికారాబాద్ మున్సిపల్ పరిధిలో 11వ వార్డు గెరిగేట్‌పల్లిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షు లు అర్ద సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకూ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



బీఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ యువకులు

- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



నవతెలంగాణ-శంషాబాద్

మండల పరిధిలోని రషీద్‌గూడ గ్రామంలోని 50 మంది మైనార్టీ యువకులు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టి. ప్రకాష్‌గౌడ్ వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతోనే ఆ పార్టీపై విశ్వాసంతో మైనార్టీలు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కొత్త పాత కలయికతో భేదభావాలు లేకుండా అందరూ తన గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంచాల రాణి రవి, ఉప సర్పంచ్ జగన్ మోహన్‌రెడ్డి, చిన్న గోల్కొండ పీఏసీఎస్ చైర్మన్ బొమ్మ దవణాకర్‌గౌడ్, సీనియర్ నాయకులు ధన్‌పాల్‌రెడ్డి, మంచాల సుధాకర్, ముక్తార్, సుధాకర్‌గౌడ్, లక్ష్మారెడ్డి, జాహింగీర్, సుభాష్, ఖాజా పాషా, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ డివిజన్ నాయకులను కలిసిన జగదీశ్వర్‌గౌడ్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం రావు ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయ కులను కలిసి వారి మద్దతు కోరినట్టు డివిజన్ అధ్యక్షుడు నల్లగండ్ల రమేష్ తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎ - బ్లోక్ అధ్యక్షులు యం డి ఇలియాస్ షరీఫ్ అనుచరులు అందరూ జగదీశ్వర్‌కు మద్దతు తెలుపుతూ భారీమెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.

వంధ్యత్వ సమస్యను అధిగమించండి

- ఒయాసిస్ ఫెర్టిలిటీ డాక్టర్ కీర్తన
- టోలిచౌకిలో గర్భం దాల్చిన తల్లులకు సత్కారం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

వంధ్యత్వ సమస్యను జంటలు అధిగమించాల్సిన అవసరం ఉందని ఒయాసిస్ ఫెర్టిలిటీ, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ వీ కీర్తన తెలిపారు. టోలిచౌకిలో గల ఒయాసిస్ ఫెర్టిలిటీలో ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చిన తల్లులందరినీ మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో 28 మిలియన్లకు పైగా జంటలు వంధ్యత్వ సమస్యను కలిగి ఉన్నారన్నారని, వీరిలో మూడు శాతం మంది మాత్రమే సంతానోత్పత్తి సహాయాన్ని తీసుకుంటున్నారని పేర్కొన్నారు. భయాల నుంచి బయటపడాలని,. ఈ సమస్యను అధిగమించడానికి సంతానోత్పత్తి నిపుణుల సహాయం తీసుకోవాలని, అవగాహన అత్యంత ఆవశ్యకమన్నారు. ఈ వేడుకలలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. కాబోయే తల్లులందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మా నైపుణ్యం, నిబద్ధతతో ఈ సంవత్సరం చాలా మంది జీవితాలకు తల్లిదండ్రుల ఆనందాన్ని అందించగలిగామని తెలిపారు. అధునాతన చికిత్సలు అందుబాటులో ఉన్నప్పటికీ, చాలా మంది దంపతులకు టెక్నాలజీపై అవగాహన లేదని తెలిపారు. దీంతో చాలా మంది ఆశను వదులుకుంటున్నారని చెప్పారు. పీజీటీ (ప్రీ-ఇంప్లాంటేషన్ జెనెటిక్ టెస్టింగ్) అనేది ఒక అధునాతన సాంకేతికత అన్నారు. ఇది ఐవీఎఫ్‌లో గర్భస్రావం ప్రమాదాన్ని తగ్గిస్తుందన్నారు. మేము ఎస్ఈటీ (సింగిల్ ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్) చేస్తామన్నారు. దీనిలో ఒక పిండం మాత్రమే స్త్రీ గర్భాశయంలోకి బదిలీ చేయనున్నామన్నారు. తద్వారా బహుళ గర్భాలు తగ్గుతాయన్నారు. ఏ జంటైనా ఒక సంవత్సరం తర్వాత గర్భం దాల్చకపోతే సంతానోత్పత్తి నిపుణుడిని సంప్రదించడం చాలా ముఖ్యమన్నారు.



గాంధీని మరోసారి గెలిపించాలి

- కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి

నవతెలంగాణ-చందానగర్

శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా అరికెపూడి గాంధీని మరోసారి గెలిపించాలని చందానగర్ కార్పొరేటర్ మంజులరఘునాథ్‌రెడ్డి కోరారు. మంగళవారం చందానగర్ డివిజన్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీ, శిల్ప ఎంక్లేవ్, గౌతమి నగర్, గంగారం హరిజన బస్తి, అన్నపూర్ణ ఎంక్లేవ్‌లో నియోజకవర్గం ఇన్‌చార్జి కంచర్ల చంద్రశేఖర్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, రవీందర్‌రావు, లక్ష్మి నారాయణగౌడ్, జనార్ధన్ రెడ్డి, వెంకటేశం, పులిపాటి నాగరాజు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సదర్ సమ్మేళనంలో బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

దీపావళి పర్వదినంను పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గంలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరెకపూడి గాంధీతోపాటు మాజీ కార్పొరేటర్ సాయిబాబా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజు, బీఆర్ఆస్ నాయకులు చెన్నం రాజు, సంపత్, యాదగిరి,ప్రసాద్, సతీష్, అశోక్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ అభ్యర్థికి మద్దతుగా యూత్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

పటాన్‌చెరు నియోజకవర్గం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా బీరం గూడ సాయికాలానికి చెందిన హంటర్ 46 యూత్ సభ్యులు అమీన్ పూర్తి చక్రపూరి కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ముదిరాజ్, అవినాష్, వంశీ, ఆకాష్, తులసిరామ్, ఎస్. రవి, సంతోష్, లింగమన్న, తదితరులు పాల్గొన్నారు.

'చేతి గుర్తుకు ఓటేయాలి'



నవతెలంగాణ-చందానగర్

చేతి గుర్తుకు ఓటేసి శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా జగదీశ్వర్‌గౌడ్‌ను గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ కూతురు వీ.హారిక కోరారు. మంగళవా రం రాజేందర్‌రెడ్డి నగర్ , చందానగర్ డివిజన్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

'బహుజన్ సమాజ్ పార్టీకి బీఎస్ఎఫ్ మద్దతు'

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

బీఎస్పీకి హెచ్‌సీయూ బీఎస్ఎఫ్ మద్దతు తెలుపుతుందని విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. తెలంగాణలో బహుజన సమాజ్ పార్టీని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను ఎదుర్కోలేక కేసీఆర్ భయపడుతూ సిర్పూర్ కాగజ్‌నగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్ప, అతని అనుచరులతో బీఎస్పీ నాయకులపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ దాడిని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ నాయకులు జోగు రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ అంతం మొదలైందని అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించాలన్నారు. బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ ప్రెసిడెంట్ చిలుక హరీష్, నాయకులు కత్తి అనిల్, అసుర పరశురాం, శంకర్, జగదీష్, మల్లేష్, ధనుష్, యాసీన్, అనిల్, చంద్రదీప్, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ రాజ్యంతోనే అన్ని వర్గాలకూ మేలు

- టీపీసీసీ సభ్యులు డాక్టర్ రితిక్ రెడ్డి





నవతెలంగాణ-కుల్కచర్ల

ఇందిరమ్మ రాజ్యం వస్తేనే అందరికీ మేలు జరుగుతుందని టీపీసీసీ సభ్యులు డాక్టర్ రితిక్ రెడ్డి అన్నారు. మంగళవారం చౌడాపూర్ మండలం చౌడాపూర్, మందిపల్ గ్రామాల్లో డీసీసీ అధ్యక్షుడు పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి గెలుపునకు ఇంటింటికి ప్రచారం చేసి ప్రజలకు 6 గ్యారంటీ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకూ లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీ సెక్రెటరీ సాయి ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, చౌడపూర్ మండల కాంగ్రెస్ నాయకులు కొత్త ఉమాపతి రెడ్డి, అనిత ఉమాపతి రెడ్డి, మందిపాల్ గ్రామ కమిటీ అధ్యక్షులు బుచ్చిబాబు, వార్డ్ సభ్యులు గిరి, జోళ్ళ బుచ్చయ్య, వంగూరు కేశవులు, గోరెంక మల్లేష్, పుల్లప్ప, సంటి యాదయ్య, భోగం యాదయ్య, శివదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

'సంస్కారంతో మాట్లాడు కేటీఆర్'



నవతెలంగాణ-పరిగి

కుల్కచర్ల మండల కేంద్రంలో సోమవారం మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలోని టీఆర్ఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల్కచర్ల మండల కేంద్రంలో కేటీఆర్ రోడ్డుషో సందర్భంగా సంస్కారహీనంగా మాట్లాడారని మండిపడ్డారు. 'నేను ఒక పీ హెచ్‌డీ డాక్టరేట్ చదువుకున్నా వ్యక్తిని నన్ను ఉద్దేశిం చి కేటీఆర్ హౌలగాడు, దివాన గాడు అనే అనుచిత పదాలు వాడుతూ సంస్కార హీనంగా ప్రవర్తించాడు' అని తెలిపారు. పరిగి నియోజకవర్గ నిరుపేద ప్రజ లకు విద్యార్థులకు 17 ఏండ్ల నుండి ఎంతో సేవ చే స్తూ పరిగి నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చి తీర్చిదిద్దాలని ఏకైక లక్ష్యంతో పని చేస్తున్న 'నన్ను ఉద్దేశించి ఈ విధంగా మాట్లాడడం కేటీఆర్ అసహనానికి ప్రతీక' అని అన్నారు. గత ఎన్నికల్లో కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను 2 ఏండ్లు పూర్తి చేస్తానని చెప్పి 5 ఏండుల అవుతున్నా ఒక్కపనీ చేపట్టలేదని విమర్శించారు. మరోసారి ప్రజలు మోసం చేసేందుకే సంవత్సరంలో పాలమూరు ఎత్తిపోతల ద్వారా నీరందిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. పాలమూరు ఎత్తిపోతలను ఆపేందుకు ఏ కాంగ్రెస్ పార్టీ నాయకుడూ కోర్టులో కేసు వేయలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని భయంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, మండలాధ్యక్షులు పరశురాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, దోమ మండలం అధ్యక్షులు విజయ్ కుమార్, రెడ్డి, కృష్ణారెడ్డి, యాదవ్ రెడ్డి, ఎంపీటీసీ జంగారెడ్డి, సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, యాదయ్య, పాలద్రి శ్రీను, పరిగి వైస్ఎంపీపీ సత్యం, కౌన్సిలర్ రియాజ్, శ్శాంతు కుమార్, యాదయ్య, సర్వర్, అయుబ్, బాస్పల్లి శ్రీను, పర్వత్ రెడ్డి, శివకుమార్, మహేష్, మొహమ్మద్, మహమూద్, జగన్, మల్లేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిగి మున్నూరు సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పరిగి

పరిగి మున్సిపల్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ సభ్యులను పరిగి పట్టణంలోని మున్నూరు కాపు భవనంలోని హైదరాబాద్ కాచిగూడ వారి సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పడమటి సదానందం, ఉపాధ్యక్షులుగా గాంేమొని శ్రీనివాస్ రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా శివసిద్ధార్థ, కోశాధికారిగా పడమటి రమేష్, ముఖ్యకార్యవర్గ సభ్యులుగా పడమటి శేఖర్, సయ్యద్‌పల్లి మోహన్‌ఆవుల రాజు, బుర్రకాని బాలకృష్ణ, పడమటి యాదయ్య, దోమ రాజు, గుంజరి లక్ష్మణ్, సయ్యద్‌పల్లి కిరణ్, సయ్యద్‌పల్లి రాజేష్, సలహాదారులు సయ్యద్‌పల్లి బాబయ్య, పడమటి అనంత రాములు, ఆకుల వెంకటయ్య, నింగలి నారాయణ, న్యాయ సలహాదారులుగా బిళ్ల పాటి లింగం కసిరెడ్డి, వెంకట్ రాములను ఎన్నుకున్నారు. మున్నూరు కాపు సంఘానికి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.





బీఆర్ఎస్, బీజేపీలు దొందు దొందే



నవతెలంగాణ-నవాబుపేట్

బీఆర్ఎస్, బీజేపీలు దొందు దొందే అని కాంగ్రెస్ అభ్యర్థి బీమ్ భరత్ అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు రెండేనని కాంగ్రెస్ మాత్ర మే పేదల కోసం పనిచేసే పార్టీ అని ఇతరులు చెప్పే దొంగ మాట లను నమ్మి మోసపోవద్దని చేతి గుర్తుకు ఓటూ వెసి భారీ మెజార్టీతో గెలిపిం చాలన్నారు. మండల పరిధిలోని ముబారక్‌పూర్, గుబ్బడి పత్యాపూర్ 'గంగాడ, గొల్లగూడ, లింగంపల్లి, ఎల్లకొండ, వట్టిమినపల్లి, కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్ ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బిబ్లాకు అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మండలాధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, సామా వెంకటరెడ్డి, గణపురం ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, కొండల్ యాదవ్, వడ్డే రాములు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గెలిపే లక్ష్యంగా పనిచేస్తా

- పట్టణ బీఆర్ఎస్ పార్టీ నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ జుబేర్ లాల
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న జుబేర్ లాల



నవతెలంగాణ-తాండూరు

తాండూరులో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గెలిపి లక్ష్యంగా పనిచేస్తామని తాండూరు పట్టణ బీఆర్ఎస్ నూతన అధ్యక్షులు జుబేర్‌లాల అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ తాండూరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జుబేర్ లాల ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చేతిలో మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జుబేర్ లాల మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, ఎన్నికల్లో భారీ విజయం సాధించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అదేవిధంగా తనకు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఇవ్వడం పట్ల జుబేర్ లాల ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాండూర్‌లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని తాండూరులో భారీ మెజారిటీతో గెలిపించు కుంటామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను, కౌన్సిలర్లను అందరితో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అపు నహీం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం





నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని కొత్లపురంలో మృతి చెందిన రెండు కుటుంబాలకు రూ. 10 వేల ఆర్థికసాయాన్ని ఎస్‌కేఆర్ ట్రస్ట్ తరపున అందించారు. మండలం లోని కొత్లపురం గ్రామంలో సోమవారం అనారోగ్యంతో మృతి చెందిన సూరం వెంకటమ్మ (42) నల్లోల్ల భాగయ్య కుటుంబాలకు సనగారి కొండల్ రెడ్డి ఎస్‌కేఆర్ ట్రస్టు ద్వారా కుటుంబానికి రూ.5 వేల చొప్పున రూ.10 వేల ఆర్థికసాయాన్ని పీఏసీఎస్ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, పంచలింగాల సర్పంచ్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఫసియోద్దీన్ ద్వారా అందించారు. కార్యక్రమంలో నాయకులు భద్రప్ప, రాయిరెడ్డి, సర్పంచ్ ప్రభాకర్, చాకలి శివరాజ్, ఊదండ శీను, డీలర్ రాములు,ఉప సర్పంచ్ రాములు, సుదర్శన్, విష్ణువర్ధన్ రెడ్డి, పందుల పాండు, పరిగి కృష్ణ, పట్లూరి రవి, లకిడిపల్లి మహిపాల్, బేగరి నారాయణ, సావధి యాదగిరి, బోయిని పాండు, సూరం రమేష్, హనుమంత్ రెడ్డి, రావులపల్లిరాజు, కుమ్మరిదశరథ్, వెల్చలచిన్న, గొల్లరాజు తదితరులున్నారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-పరిగి

మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ వెంకటేష్, 500ల మంది బీఆర్ఎస్ నాయకులు డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందన్నారు. కేసీఆర్ ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. సీఎం కేసీఆర్ మాటలకు మోసపోవద్దన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని అయినాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ అభ్యర్థి డీసీసీ అధ్యక్షులు టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామస్తులకు కాంగ్రెస్ నాయకులు 6 గ్యారంటీ పథకాలను వివరించారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలకు ఆకర్షితులై టి.రామ్మోహన్ రెడ్డికి చేయి గుర్తుకు ఓటేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు జాఫర్ బాబయ్య, మైభయ్యా మేకల గోవర్ధన్, గార్లపల్లి నర్సింలు, మేకల శ్రీనివాస్, మల్లయ్య, బేగరి సుధాకర్, భీమయ్య, రాజు, కృష్ణయ్య, భీమయ్య, మల్లయ్య, ఖదీర్, జాంగిర్, వరంగల్, సాయి కుమార్, గార్లపల్లి పెద్ద భీమయ్య, మాజీ సర్పంచ్ మున్నయ్య, మాజీ సర్పంచ్ మైసయ్య, ఎండి ముక్తర్, ఎర్ర రాములు, సంగిని నరసింహులు, పొట్ట రాము లు, పొట్ట బసంతయ్య, మేకల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదోళ్ల ప్రతి రూపంగా నేను ఉంటా...

- మీ ఆపతి సంపతిలో నేను ఉంటా
- మీకు అన్ని విధాలా అండగా ఉంటా
- క్రిమినల్ నేరస్తులను, పార్టీలు మారే ఉసరవెల్లి నాయకులను నమ్మి మోసపోకండి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య





నవతెలంగాణ-చేవెళ్ల

పేదోళ్ల ప్రతి రూపంగా నేను ఉంటా నన్ను ఆశీర్వదించాలని చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల మండలంలోని కౌకుంట్ల, నౌలయపల్లి, అంతారం, హస్తేపూర్, కుమ్మెర, మల్కాపూర్ తదితర గ్రామాలల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య మాట్లాడుతూ.....కాంగ్రెస్ నేతలు 70 ఏండ్లుగా మాయ మాటలు చెబుతూ అధికారంలో కొనసాగారు తప్ప..ప్రజలకు ఎలాంటి మేలు చేకూర్చలేదన్నారు. ఎన్నికల ముందు మాత్రమే ప్రజల ముందుకు వచ్చి అడ్డగోలు హామీలిస్తూ మోసగించడమే వారి లక్ష్యమన్నారు. గత పాలకులు షూరిటీ ఉన్న వారికే ప్రభుత్వ రుణాలు అందించే వారని...ఏ కొందరికో ప్రభుత్వ పథకాలు దక్కేవని తెలిపారు. అలాంటిది తెలంగాణ రాష్ట్రంలో ఏలాంటి షరతులు లేకుండానే అర్హులకు రుణాలు అందించడమే కాకుండా.. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు వర్తించేజేసే విధంగా బీఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు. ఎవరు ఏ రంగంలో స్థిరపడాలనుకుంటే వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ రంగంలో అవకాశం కల్పిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా కేసీఆర్‌కు బాసటగా నిలిచారని.. రాబోయే ఎన్నికల్లోనూ మరోసారి అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళిత వర్గాల అభ్యున్నతి కోసం దళితబంధు లాంటి పథకం అమలు చేసి అభివృద్ధి పరిచారన్నారు. దళితులు వారి జీవితాల్లో వెలుగులు నింపుకున్నారని చెప్పారు. రకరకాల వ్యాపారాలు ప్రారంభించి, మరో పది మందికి ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. రాబోయో తొమ్మిదేండ్లలో రాష్ట్రంలోని దళితులందిరికీ మరింతా ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇండ్లు లేని నిరుపేదల కోసం గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు కట్టిస్తామన్నారు. రైతులకు అవసరమైన విద్యుత్, నీళ్లు అందించిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందనీ, ఈ విషయం గ్రామాల్లో ఏ ఒక్కరిని అడిగినా చెబుతారన్నారు. అంతేకాకుండా పింఛన్లు, రోడ్లు, డ్రయినేజీ నిర్మాణ పనులు చేపట్టి గ్రామాలను రూపురేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. ఈ ఎన్నికల మేనిఫెస్టోలో పేదలు మరింత లబ్ది పొందే విధంగా ఉన్నాయని వెల్లడించారు. ప్రభుత్వం మంచి పథకాలు అమలు చేస్తుంటే ప్రోత్సహించాల్సింది పోయి.. తమ స్వలాభం కోసం లేని పోని..పసలేని విమర్శలు చేయడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు కేవలం పదవులకోసం పాకులాడుతున్నారు తప్ప.. ప్రజాక్షేమాన్ని కాదన్నారు.' నేను తెరిచిన తెల్ల పుస్తకం, నాపై క్రిమినల్ కేసులు, భూ దందాల ఆరోపణలు, సెటిల్‌మెంట్ బెదిరింపులు ఏమీ లేవనీ, నేను ఏప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ చేవెళ్ల ప్రజల అభివృద్ధికి తోడ్పడుతున్నానని' అన్నారు. చేవెళ్ల అభివృద్ధే ధ్యేయంగా కృసి చేస్తున్న తనకు మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ఓటరు అభ్యర్థులను కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, చేవెళ్ల జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బక్కరెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ మిట్ట రంగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, మల్లారెడ్డి, సులోచన్ ఆంజనేయులు గౌడ్, గాయత్రి గోపాలకష్ణ, వెంకటయ్య, నడిమొల్ల లావణ్యాశంకర్, నరహరి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జంగారెడ్డి, ఎంపీటీసీలు సత్యానారాయణ చారి, మాజీ ఎంపీపీ బాల్ రాజు, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, మాజీ మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్గని నరేందర్ గౌడ్, చేవెళ్ల పట్టణ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జున రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, వెంకటేష్, మాజీ డైరక్టర్ యాదగిరి, ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, నరేందర్ రెడ్డి, నాగుల్ రెడ్డి, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- అభివృద్ధిలో మహేశ్వరం ముందంజ
- సబితమ్మను ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలిపించాలి
- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితమ్మకు ఓటు వేసి మరోసారి అధిక మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కందుకూరు మండల్ మాదాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితమ్మకు ఓటు వేయాలని ఆ గ్రామ సర్పంచ్ మంద సాయిలు ఆధ్వర్యంలో గడప గడప ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోనికి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సబితారెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో బీటీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీ రోడ్లు, నూతన పంచాయతీ భవనాల నిర్మాణ పనులు శరవేగంగా జరిగాయన్నారు. అభివృద్ధికి మారుపేరు అయినా సబితమ్మకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు మన్నే జయందర్ సొసైటీ చైర్మన్ చంద్ర శేఖర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు గంగాపురం లక్ష్మి నర్సింహా రెడ్డి, మాజీ ఎంపీపీ పల్సమహేష్ గౌడ్, రైతు సంఘం అధ్యక్షులు కృష్ణ రాంభూపాల్ రెడ్డి, మాజీ సొసైటి చైర్మన్ ర్యాపాకు ప్రభాకర్ రెడ్డి , యూత్ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గుయ్యాని సామయ్య, మాజీ సర్పంచ్ జంగారెడ్డి, నాయకులు సదానంద్ గౌడ్, ఆనెగొని పాండు, డైరెక్టర్ సాదా పాండు రంగారెడ్డి, సీనియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్, మహేందర్ రెడ్డి, తలసాని సురేందర్ రెడ్డి, సర్గారి బాల్ రెడ్డి,గుల్వి జైపాల్, నగేష్ నరేందర్, మంద కుమార్, మహేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-మాడ్గుల

మండలంలోని నాగిళ్ల గ్రామంలో ఇటీవల గొల్ల జంగమ్మ , చాట్ల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఇరువురికి గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పాలకుర్ల రాజు గౌడ్ బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సారుభూతి తెలిపారు. వారికి రూ.మూడు వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దండు మల్లేష్, పాలకూర మల్లయ్య, సాటు తిరుపతయ్య, చాట్ల యాదయ్య, సాటు వెంకటయ్య, వడ్డమోని చింటూ, తదితరులు ఉన్నారు.



మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా యువత పని చేయాలి

- బీఆర్ఎస్వీ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల ప్రశాంత్ యాదవ్



నవతెలంగాణ-మంచాల

ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా యువత పని చేయాలనీ బీఆర్ఎస్వీ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల ప్రశాంత్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ10 ఏండ్ల కాలంలో ప్రభుత్వం కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై, 2023 అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోపై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించే విధంగా యువత కృషి చేయాలన్నారు. అంతేగాక ఎంకే ఆర్ ఫౌండేషన్ ద్వారా చేసిన సేవలపై కూడా అవగాహన కల్పించాలన్నారు. కానీ ఐదేండ ఎన్నికల సమయంలో వచ్చే కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులను నమ్మొద్దన్నారు. కావున ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికుడికి తోటి కార్మికుల చేయూత



నవతెలంగాణ-మాడ్గుల

మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుడు నాగిల్ల రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెంది రవి మృతి చెందడంతో కుటుంబం వీధిన పడింది. మంగళవారం మృతుని కుటుంబానికి ఆడుకునేందుకు తోటి కార్మికులు భిక్షాటన చేసి, రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఏ ఆపద వచ్చినా అందరం కలిసి కట్టుగా ఉండి, తోటి వారిని ఆదుకోవాలని భవన నిర్మాణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పి. నరసింహా గౌడ్ సూచించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు గ్రామ అధ్యక్షుడు నాగిల్ల వెంకటయ్య, కార్యదర్శి పల్లెటి నరసింహా, గౌరవ సలహాదారు రామస్వామి, యాదయ్య, అంజయ్య, జంగయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నాగిళ్లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపునకు ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-మాడ్గుల

మండలంలోని నాగిళ్ల గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుర్క జైపాల్ యాదవ్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తల ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పాలకూర్ల రాజుగౌడ్, నాయకులు చలమంద గౌడ్, మాజీ ఎంపీటీసీ సురమళ్ళ సత్తయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సురమళ్ళ చెన్నయ్య, వార్డు సభ్యులు పులికంటి మహేష్, పల్లేటి నర్సింహా, నాగిళ్ల మహేష్, వడ్డేమోని యాదయ్య, బందెల జగన్, ఊరకుంట్ల వెంకటయ్య గౌడ్, నేవూరి యాదయ్య, పాలకూర్ల అశోక్‌గౌడ్, పల్లేటి చంద్రయ్య, చాట్ల శ్రీశైలం, చాట్ల గోపాల్, చాట్ల కృష్ణ, వడ్డేమోని హరికిషన్, పల్లేటి కృష్ణయ్య, పల్లేటి నర్సింహా, పల్లేటి తిరుపతయ్య, పల్లేటి శ్రీశైలం, వడ్డేమోని చింటూ, సురమళ్ళ జైపాల్, సురమళ్ళ రాందాస్, ఈర్ల ఉమేష్, పులికంటి శ్రీకాంత్, చాట్ల రాజు,పులికంటి యాదయ్య చాట్ల వెంకటయ్య, శంకర్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే మహిళల అభివృద్ధి సాధ్యం'



నవతెలంగాణ-చేవెళ్ల

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే మహిళల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంది. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని సింగప్పగూడ, న్యాలట, ఖానాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామైన భీంభరత్ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటింటికీ తిరిగి మహిళలను ఓటు హస్తం గుర్తుకు ఓటు వేసి భీం భరత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తుందన్నారు. మహాలక్ష్మీ పథకంతో మహిళలకు నెలకు రూ.2500, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రైతు భరోసాతో రైతుకు ఎకరాకు ఏటా రూ. 15వేలు, కౌలు రైతులకు వర్తింపు, రైతు కూలీకి ఏటా రూ. 12వేలు వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్, చేయూత, నెలకు రూ. 4వేల ఫించన్, రూ. 10లక్షల ఆరోగ్యబీమా, యువ వికాసంతో కళాశాల విద్యార్థులకు రూ. 5లక్షల సహాయం, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు, ఉద్యమ కారులకు 250 గజాల స్థలం, గృహాజ్యోతి, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తుందని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలని కోరారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు.



బీఆర్ఎస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నెల రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడితే ప్రజలకు, రైతులకు, నాయకులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు దవల్ గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, నర్సింలు, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, పెంటయ్య గౌడ్, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మహిళా మండల ప్రధాన కార్యదర్శి సరిత, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు దుర్గ ప్రసాద్, ప్రభాకర్, పాండు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలి

- **కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, చీమల జంగయ్యయాదవ్**



నవతెలంగాణ-మంచాల

ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజక ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజక నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్ ప్రజలను కోరారు. మంగళవారం మండల పరిధిలోని చెన్నరెడ్డి గూడ గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15ఏండ్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనుక బడిపోయిందన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రభుత్వం నుంచి నిధులు తేవడం లో, నియోజకవర్గ అభివృద్ధి చేయ డంలో కూడా విఫలమై య్యారని విమర్శించారు. ఓటర్లు అందరూ చెయ్యి గుర్తుకు ఓటేసి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, ఇబ్రహీం పట్నం నియోజక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెనీగా వెంకటేష్, ముచ్చర్ల వెంకటేష్ యాదవ్, బానవత్ శ్రీను నాయక్, పగ౯డాల శ్రీశైలం, గ్యార బుగ్గ రాములు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలు అమలు

- **కాంగ్రెస్ శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు కొండకల్ జనార్థన్‌రెడ్డి**



నవతెలంగాణ-శంకర్‌పల్లి

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ శంకరపల్లి మండల అధ్యక్షుడు కొండకల్ జనార్థన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళ వారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఇంటింటకీ తిరిగి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోని బడుగు, బలహీన, వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఒరుగబెట్టింది ఏమీ లేదని ఆరోపించారు. చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రామిన భీంభరతను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి, మండల మైనార్టీల అధ్యక్షులు మహబూబ్ హుస్సేన్, బలవంత రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సింగపురం సుధాకర్ రెడ్డి, నసిరుద్దీన్, శశికాంత్, ఎజాస్, తౌఫిక్,సర్తాజ్, బచ్చ గొల్ల శ్రీశైలం, సింగపురం రామచందర్, పల్లె శంకర్ పల్లి బద్దం కృష్ణారెడ్డి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు
- తమ్మలోనిగూడ నయారా పెట్రోల్ బంక్ వద్ద ఘటన
- అతివేగమే ప్రమాదానికి కారణం
- సీఐ సైదయ్య



నవతెలంగాణ-యాచారం

ఓ ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడటంతో ఒ వ్యక్తికి తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈ ఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళవారం చోటుచేసుకుంది. సీఐ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి కాధాసు సాగర్ (20), దుగ్యాల భవాని ప్రసాద్ కలిసి ఏటీఎం బైక్ పైన మాల్ వైపు అతివేగంతో వెళ్లుతున్నారు. వీరిద్దరూ వృత్తిరీత్యా సేల్స్ మాన్‌గా ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ దగ్గర నివాసం ఉంటున్నారు. అయితే హైదరాబాద్ నుంచి కెటిఎమ్ బైకుపైన అతివేగంతో వస్తూ తమ్మలోనిగూడ నయారా పెట్రోల్ బంకు సమీపంలో బైక్ అదుపుతప్పి కిందపడిపోవడంతో సిరిసిల్లా జిల్లా, వనపల్లికి చెందిన సాగర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి భవానీప్రసాద్‌కు తీవ్ర గాయాలు కాగా, అతన్ని 108 సర్వీస్ ద్వారా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ సైదయ్య తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షులు గుజ్జుల మహేష్



నవతెలంగాణ-తలకొండపల్లి

కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే సీడబ్ల్యూసీ డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి తమ నివాసంలో దీపావళి సందర్భంగా ఆయనను కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేశ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్య గుప్తా, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాటిక నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లవల్లిలో ఇంటింటికీ సీపీఐ(ఎం) నాయకుల ప్రచారం



నవతెలంగాణ-యాచారం

ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి, సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) నాయకులు ప్రజలను కోరారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని నల్లవల్లి గ్రామంలో ఇంటింటికీ తిరిగి, ఓటర్లు అందరూ సుత్తి కొడవలి సుక్క గుర్తుకు ఓటేసి, పగడాల యాదయ్యను అసెంబ్లీకి పంపాలని కోరారు.

జోరుగా సీపీఐ(ఎం) ప్రచారం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారం మండలంలో సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య తరపున ఆ పార్టీ నేతలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేపట్టారు. పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రజల కోసం నిత్యం పనిచేసే కమ్యూనిస్టులను ఈ ఎన్నికల్లో గెలిపించాలని వారు కోరారు. వీరి ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-యాచారం











బీఆర్ఎస్ హయంలోనే పేదలకు మేలు





- ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను మరోసారి ఆశీర్వదించండి
- మిషన్ భగీరథ వైస్ చైర్మన్, జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్

నవతెలంగాణ-తలకొండపల్లి

బీఆర్ఎస్ హాయంలోనే పేదలకు మేలు జరుగుతుందని మిషన్ భగీరథ వైస్ చైర్మన్, జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంట్రావుపేటలో సర్పంచులు అలివేలు, జీర్య నాయక్, హైమావతి రమేష్, ఎంపీటీసీ సరిత గణేష్ గుప్తా ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో ఒకసారి తెలుసుకోవాలన్నారు. గతంలో ఎన్నికల ముందు ప్రకటించిన పథకాలే కాకుండా కొత్త పథకాలు ప్రకటించి పేదలకు సీఎం కేసీఆర్ మేలు చేశారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి చేరాయన్నారు. ఇప్పుడు మళ్లీ సీఎం కేసీఆర్ ప్రకటించిన పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నల్లపూరం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు ఈశ్వర్ నాయక్, చంద్రయ్య, లక్ష్మణ్ నాయక్, కిషన్ నాయక్, ఎంపిటిసిలు రామస్వామి, మండలాధ్యక్షులు కుమ్మరి శంకర్,సీనియర్ నాయకులు దశరథ్ నాయక్, రైతు సమన్వయ అధ్యక్షులు నర్సింహా, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ నాయక్, కోఆప్షన్ సభ్యులు ఇమ్రాన్,ఉప సర్పంచ్ పద్మ గరుసింగ్, నరేష్ రాజు, సింగల్ విండో డైరెక్టర్లు శేఖర్ యాదవ్, శేఖర్. మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దరువుల అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు. రాజు , గోపీ నాయక్, నాయకులు జంగయ్య, రాఘవేందర్, శ్రీను, మల్లేష్, శేఖర్, మల్లయ్య, శంకర్, యువకులు, గ్రామస్తులు మహిళా తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌ను గెలిపించాలి'

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలోని మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి గుర్కా జైపాల్ యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు నారోత్తమ్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన నాయకుల్లో మధు, శ్రీను, చెన్నయ్య, రాజు, శేఖర్, ప్రభాకర్ ఉన్నారు.



కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎర్ర జనార్దన్ రెడ్డి, జగన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, బత్తుల బాలకుమార్‌గౌడ్, పర్వతాలుయాదవ్, రాజు, కృష్ణ బ్రహ్మాచారి, శేఖర్, తిరుపతిరెడ్డి, చెన్నారెడ్డి, పెంటయ్య, రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కుమ్మరి శంకర్

నవతెలంగాణ-తలకొండపల్లి



బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ మండలాధ్యక్షులు కుమ్మరి శంకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దూరు తండాలో మండలాధ్యక్షులు, సర్పంచ్ సక్రి కిషన్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ నుంచి వచ్చిన నాయకులు పెద్ద ఎత్తున్న బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బైక్ నుంచి కింద పడి గాయలైన శ్రీనును పరామర్శించి రూ. 2 వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శంకరన్న విజయం ఖాయం

- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజలకు సంక్షేమం
- ఇంటింటి ప్రచారంలో మండల అధ్యక్షులు గూడ వీరేశం

నవతెలంగాణ-కేశంపేట

షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకరన్న విజయం ఖాయమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూడ వీరేశం ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిధిలోని బొదునంపల్లి, లేమామిడి, తుర్కలపల్లి, గాంధీ శంకర్ పల్లి, నిర్దవెల్లి, శ్యాంరావుతాండలలో ఆయా గ్రామాల గ్రామ కమిటీల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు రెండుసార్లు అవకాశం కల్పించారని కానీ గద్దెనెక్కిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు వరగబెట్టింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో గ్రామాలను అభివృద్ధి పరచడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజల నమ్మకాన్ని మంటగలిపి నేడు ఓట్లు అడుగుతున్న బీఆర్ఎస్ నేతలకు ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెప్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బడుగు,బలహీన వర్గాలతోపాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు దక్కాయని వివరించారు. ఇచ్చిన ప్రతి హామీకి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని,



అధికారంలోకి వచ్చిన వెంటనే ముందుగా 6గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ఓటర్లకు తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్ రెడ్డి,శ్రావణ్ రెడ్డి,తుమ్మల గోపాల్ ముదిరాజ్, గిరి యాదవ్,భాస్కర్ గౌడ్,రుప్లానాయక్, బాలాజీ, పాండు, బాలకృష్ణయ్య, నరసింహ, ప్రకాష్, అశోక్, యాదయ్య, ఆంజనేయులు, మల్లయ్య, వివిధ గ్రామాల చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.